
జ్ఞానామృతం
శివపరమాత్ముని మానస సరోవరం నుండి వెలువడే
విశ్వస్పందనా శక్తియే 'ఓం' ధ్వని

























1.ఓంశాంతినగర్(కడప): టీచర్స్‌యోగభట్టి కార్యక్రమంలో టీచర్‌బెహన్‌జీలతో జ్యోతిప్రజ్వలచేస్తూ బి.కె.గీతాబెహన్‌జీ . 2.కల్వకుర్తి(మహబూబ్‌నగర్): నూతనసంవత్సరం సందర్భంగా క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తూ పార్లమెంట్ సభ్యులు పి.రాములుగారు, శాసనసభ్యులు జి.జైపాల్‌యాదవ్‌గారు, జడ్పీటిసి విజితారెడ్డిగారు, మున్సిపల్‌చైర్మన్ ఎడమసత్యంగారు, బి.కె.విజయగారు, బి.కె.వివేకానందగారు. 3.సోమయాజులపల్లి(కర్నూలు): సోమయాజులపల్లినుండి కన్యాకుమారివరకు 'మిట్టిబచావో' సైకిల్‌ర్యాలిని ప్రారంభిస్తూ బి.కె.విజయగారు, బి.కె.ఆదిలక్ష్మిగారు, బి.కె.సుబ్బారావుగారు తదితరులు. 4.భీమవరం:కార్తీకదీపోత్సవం ప్రారంభించిన మున్సిపల్‌కమీషనర్ శ్యామలగారికి ఈశ్వరీయకానుకనిస్తూ బి.కె.రేవతిగారు, మాలకొండయ్యగారు. 5.విజయవాడ: ఆంధ్రలయోలాకాలేజిలో 'ఎ డేవిత్ మైసెల్ఫ్' కార్యక్రమంలో 'సెల్ఫ్‌అవేర్నెస్ అండ్ సెల్ఫ్‌రిఫ్లెక్షన్' గురించి వివరించిన అనంతరం బి.కె.పద్మజాగారిని, బి.కె.మణిగారిని, బి.కె.శిరీషగారిని సన్మానిస్తూ డా॥ఎ.ఫ్రాన్సిస్‌గారు, డా॥డి.బాలస్వామి గారు. 6.బోయిన్‌పల్లి(సికింద్రాబాద్): సెంట్‌మార్టిన్‌ఇంజనీరింగ్‌కాలేజ్ చైర్మన్ మర్రిలక్ష్మారెడ్డిగారికి, కాలేజ్‌ప్రిన్స్‌పల్‌సంతోష్‌కుమార్‌పాత్రగారికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బి.కె.ఉమగారు, మౌంట్‌అబూనుండి విచ్చేసిన రాజయోగి బి.కె.దిల్‌రెడ్డిగారు, బి.కె.శ్రీనివాస్‌చారిగారు. 7.నెక్కల్లు(విజయవాడ): జాతీయరైతుదినోత్సవంలో రైతులకు 'శాశ్వతయోగిక్ వ్యవసాయం' గురించి వివరించిన అనంతరం బి.కె.రత్నగారు తదితరులు. 8.ఓర్వకల్(కర్నూలు): జాతీయరైతుదినోత్సవంలో పాల్గొన్న గ్రామసర్పంచ్‌తోపాటు బి.కె.రాధాకృష్ణగారు, బి.కె.ప్రదీప్‌గారు తదితరులు.



పాఠక మహాశయులకు

## మహాశివరాత్రి శుభాకాంక్షలు

- ప్రధాన సంపాదకులు


# GYANAMRUTHAM

TELUGU MONTHLY MAGAZINE

VOL.17 ISSUE 11 FEBRUARY 2022


## జ్ఞానసూచిక


- సంపాదకీయం
  సృష్టి విచిత్రం ... 4
- నా బాబానే నాకు రక్ష ... 6
- సత్యం శివం సుందరం ... 7
- సంజయుని కలం:
  యోగీ జీవనం ... 8
- సత్యాన్ని గ్రహించాలి ...10
- జ్ఞానపదులు ...10
- అంతరంగం శీర్షిక:
  ఆరంభం ...13
- వర్తమాన సరిస్థితులు ...14
- మనసా సేవ ...17
- అలౌకిక అనుభవం ...18
- కథామృతం:
  యుక్తి ...20
- సహాయం ...21
- తపస్వీ ...23
- అంతరంగం శీర్షిక:
  సంభ్రమం ...24
- సమయాన్నిసద్వినియోగం... ...26
- సర్వోన్నత చికిత్స ...28
- సహయోగశక్తి ...30
- చాణక్యనీతి ...34



**"GYANAMRUTHAM" Telugu Monthly Magazine**

Editor : **Rajyogini B.K. Saroja**

**PRAJAPITA BRAHMA KUMARIS ISHWARIYA VISHWAVIDYALAYA**



H.Q.: Mount Abu, Rajasthan, India
**B.O. :** # 7-1-406, Monda Market, Secunderabad - 500 003.
Phone : 040-2771 2444 E-mail : **mondabk@gmail.com**


**గమనిక:**

చందాదారులుగా చేరదలచుకున్నవారు తమ **చందాలను** **యం.ఓ. / డి.డి. / నగదు** ద్వారా **"GYANAMRUTHAM"** పేరిట మాత్రమే పంపగలరని మనవి.

**సంవత్సర చందా : రూ.100/-మాత్రమే**


ప్రధాన సంపాదకులు : **బి.కె. సరోజ బెహన్** || సహ సంపాదకులు: **బి.కె. ప్రేమ్‌కుమార్**

# సృష్టి విచిత్రం

సంపాదకీయం



**ఈ** ప్రపంచంలో ఎన్నో చిత్ర విచిత్రాలను నిత్యం చూస్తుంటాము. కాని మనిషికి తెలిసీతెలియనిసూక్ష్మవిచిత్రాలెన్నోవున్నాయని అవగాహన లేదు. కనీసం అర్థంచేసుకోవాలనే ఆలోచన కూడారాదు. అందుచేతనే సర్వజ్ఞుడు, సర్వశక్తివంతుడైన భగవంతునికోసం భక్తులు అర్థకల్పం వరకు భక్తిచేసి పరితపించవలసివచ్చింది.

విదేహి,జననమరణరహితుడైన పరమాత్మను తిరిగి జీవాత్మ కలుసుకొనే విధానమేవిచిత్రం. స్వయంగా పరమాత్మ బోధించిన రాజయోగం, అదే మన్మనాభవ! మహామంత్రం. భగవంతుడు సృష్టి, స్థితి, లయాలకు కారకుడంటారు. త్రిమూర్తినాధుడైన ఆపరమశివుడే బ్రహ్మ, విష్ణు, శంకరులద్వారా స్వర్గస్థాపనా, పాలనా, తమోప్రధాన కలియుగ మహా వినాశనం చేయిస్తారని తెలియకపోవడం విచిత్రమే.


మానవాత్మలమైన మనం
ఆ పరంపిత ఇంటినుండి
(ముక్తిధామం) ఈ సృష్టిపైకి
శరీరం ధరించి
పాత్రను అభినయించుటకు
వచ్చామేగాని తిరిగి ఇంటికి
వెళ్ళాలనే ధ్యాసలేకపోవడం
కూడా విచిత్రమనిపిస్తుంది.
'వస్తావట్టిదే, పోతావట్టిదే,
ఏదిరాదువెంట' అని తత్వాలు
పాడుకుంటూ కర్మబంధనలు
కర్మసంబంధాల
భారంపెంచుకొనే
మనిషి మనస్తత్వం
ఎంతో విచిత్రం గదా!
తిరిగివెళ్ళేటపుడుసంపాదించుకున్న
పుణ్యకర్మల ఖాతాయే తిరిగి
ఈ సృష్టిమీదికి వచ్చేటపుడు
మనవెంట వస్తుందనే
కర్మలగుహ్యగతిని గ్రహించాలి.




మానవాత్మలమైన మనం ఆ పరంపిత ఇంటినుండి (ముక్తిధామం) ఈ సృష్టిపైకి శరీరం ధరించి పాత్రను అభినయించుటకు వచ్చామేగాని తిరిగి ఇంటికి వెళ్ళాలనే ధ్యాసలేకపోవడం కూడా విచిత్రమనిపిస్తుంది.

'వస్తావట్టిదే,పోతావట్టిదే,ఏదిరాదువెంట' అని తత్వాలు పాడుకుంటూ కర్మబంధనలు, కర్మసంబంధాల భారంపెంచుకొనే మనిషి మనస్తత్వం ఎంతో విచిత్రం గదా! తిరిగివెళ్ళేటపుడు సంపాదించుకున్న పుణ్యకర్మల ఖాతాయే తిరిగి ఈ సృష్టిమీదికి వచ్చేటపుడు మనవెంట వస్తుందనే కర్మలగుహ్యగతిని గ్రహించాలి.

వియ్యానికైనా, నెయ్యానికైనా... సమానత్వం ఉండాలని పెద్దలంటారు. పరమాత్మపట్ల స్నేహ సంబంధాలున్నపుడే సమానత్వస్థితి ఏర్పడుతుంది. త్రిలోకనాథుడు,పతితపావనుడైనశివపరమాత్మ ఈసృష్టిపైనఅవతరించి సృష్టి ఆదిమధ్యాంత జ్ఞానమిచ్చి పతితాత్మలను పావనం చేస్తున్నారని తెలుసుకోలేకపోవుట అత్యంతవిచిత్రం. పరమపవిత్రుడైన పరంపిత తన సమానంగా పవిత్రమైతే తిరిగి తనవెంటతీసుకొని వెళ్తానంటే మరి మన పాపఖాతాను భస్మం చేసుకోలేని మన వివేకశూన్యత కూడ విచిత్రమే.

గొప్ప గొప్ప యోగులు,మహర్షులవంటి వారుకూడ 'నిన్నునీవు తెలుసుకో'అంటూ అందలిస్పష్టతనుతెలియజెప్పలేక'ఆత్మయే పరమాత్మ' యనుట,మాయబుద్ధినికప్పివేయడం పరమవిచిత్రమను కోవాలి.

రాజయోగమనేది ఏ ఒక్క మతానికి వ్యక్తికి చెందినదికాదు. ఇది పరంపిత పరమాత్మనుపొందే విశ్వజనీనము. ఆచరణయోగ్యమైన భాగ్యము లేక భగవంతుడిచ్చే దివ్యప్రసాదంగా భావించాలి. మానవాత్మలమైన మనం ఆ పరంప్రియుడైన పరమాత్మనుండి 5వేల సంవత్సరాల

క్రితం వేరైనప్పటికీ తిరిగి ఆయనతో మనకున్న సంబంధాన్ని అనుభవంచేసుకొని ఆత్మ చైతన్యం పొందుటయే యోగంయొక్క పరమలక్ష్యం. ఇది పురుషోత్తమసంగమయుగంలోనే పరమాత్మ సన్ముఖంలో మాత్రమే నెరవేరుతుంది. దేహం మీద ప్రేమ జైలుమీదప్రేమవంటిది. చాలాకాలంగా ఈ శరీరమనే జైలులోవుండే అలవాటువలననిజమైన ఆత్మస్వాతంత్ర్యాన్ని విస్మరించి పరమశిక్షకుడైన పరమాత్మ వివరించేవిచిత్రాలనుగ్రహించలేకున్నాము.

సృష్టిప్రారంభానికి ముందునుంచే విశ్వచేతన్యమైన భగవంతుడు పరిపూర్ణుడు, సచ్చిదానంద స్వరూపుడు. ఆత్మ శరీరంతో తాదాత్మ్యం చెందినపుడు అహంతోనిండి అజ్ఞానంలోవుంటుంది.అదేఆత్మ విశ్వ చైతన్యమైన పరమాత్మ సంబంధంలో తాదాత్మ్యము పొందుటకు ఆ పరమప్రియుని కలుసుకోవాలని తపిస్తుంది. అందుకే శివబాబా బ్రహ్మాబాబా యొక్క అంతిమక్షణాలలో 'నిరాకారి, నిర్వికారి, నిరహంకారి' అనే సారవంతమైన మూడు మహావాక్యాలను ప్రబోధించడం జరిగింది.

నీవు నిరాకారిఆత్మవుపంచవికారముల ప్రలోభాన్ని వదలి నిర్వికారివైతేనే నావెంటరాగలవు, నీవు ఆత్మ దేహాభిమానంవదిలి నన్నుగుర్తుచేసినపుడే నిరహంకారివై పుణ్యాత్మకాగలవని పరమాత్మ ఆదేశించారు. ఈ సత్యమైన జ్ఞానయోగాలను బుద్ధిలో నిలుపుకున్నపుడే ఆత్మపవిత్రమై సూక్ష్మవిచిత్రాలను అర్థంచేసుకుని తనదివ్యచరిత్రను తయారు చేసుకుంటుంది.

మనం పరమాత్మ పిల్లలం శరీరంలో బంధీలై ఉండటానికికాదు మనం వున్నది. మనదివ్యమైన హక్కును తగురీతిలో వినియోగించి జీవించాలి. పరంపితను అందుకొనే ఏకైకమార్గం ప్రేమ. తండ్రీ నీవు లేకుండా నేను జీవించలేను నా చెతన్యం వెనుకవున్న శక్తినీవే అని స్వార్థపరత్వాన్ని వదిలి ఆయనకోసం యోగం చేయగలగాలి. అందుచేత ఆయన ఇచ్చిన జ్ఞానంతో ప్రేమకు దారి సుగమమవుతుంది. ఆ పరంజ్యోతిని గురించిన జ్ఞానం ఆ పరంప్రియునిపట్ల ప్రేమకన్నా ముందేవుంటుంది. ఆయన పరిచయం తెలిసినపుడే మనను ఆయనకు అర్పించుకోగలము. ఇదెంతో సూక్ష్మమైనఅద్భుతం.వర్ణించలేని సృష్టి విచిత్రం గదా !

**బి.కె. సరోజ**
ప్రధాన సంపాదకురాలు

## శతక రత్నావళి

**ఎన్ని ఫలములున్న నీఫలం బెక్కుడు**
**అన్ని సుఖములందు నధికమగును**
**కన్నది కననిదయి కనిపించు కర్మము**
**విశ్వదాభిరామ వినురవేమ !**

**భావము :** *తనకు తెలిసిచేసినా తెలయకచేసినా కర్మలన్నిటికీ ఫలం లభించక తప్పదు. కనుక ఫలాలన్నిటిలోనూ కర్మఫలమే గొప్పది.*

ఓం శాంతి



# నా బాబానే నాకు రక్ష

● రాజయోగిని గుల్జార్‌దాదీజీ.

మీరంతా మీభాగ్యం గురించి విన్నారు కదా! అన్నిటికన్నా మొదటి భాగ్యం 'మనమంతా ప్రతి కల్పంలో బాబాకు భాగ్యశాలియైన పిల్లలమయ్యాము, ఇపుడుకూడా తిరిగి ప్రతికల్పంలో మనవే అవుతామంటే ఇదెంతగొప్పభాగ్యం'. బాబా అంటారు పదహారువేల మాలలో చివరిపూసకూడాచాలా భాగ్యశాలియే.

కొంతమంది తమ భాగ్యమేదీ లేదనుకుంటారు. కాని బాబా మాత్రం పిల్లలైన ప్రతి ఒక్కరినీ 'భాగ్యశాలి'యనేదృష్టితోనే చూస్తారు. ఏవిశేషత లేకపోవడమనేది జరగదు. మీలోని ఒక విశేషత ఏదో బాబాకు చాలా నచ్చినందువలన మిమ్మల్ని తన వారిగా చేసుకున్నారు. మీరు బాబాను గుర్తించి మనస్ఫూర్తిగా బాబాను నాతండ్రి అని అనుకునే విశేషత తక్కువేమీకాదు.

అర్జునుడనైన నాకు జ్ఞానం వినిపించేందుకు బాబా నాకోసం వచ్చారు. నేనే బాబాకు విశేషమైన సంతానాన్ని, ఇదే విశేషమైన రూపంతో బాబా ప్రతిఒక్కరిని చూస్తారు. ఎందుకంటే కోట్లలో కొద్ది మంది, ఆ కొద్దిమందిమీరే కదా! బాబాను మూడవ నేత్రంతో గుర్తించి సంబంధాన్నిజోడించి నాబాబా అన్నారు. కావున నాదనుకున్నచోట అధికారం ఉంటుంది. ఆ అధికారంతోనే బాబాను గుర్తుచేయాలి. బాబా ఇచ్చే శ్రీమతంపై చిత్తం అంటూ నడుస్తున్నచో ఆ పరమాత్మ మీ ఎదుట హాజరవుతారు.

మనసారా బాబా అనేవారికి బాబా సహాయం అనుభవం కాకపోవడమంటూ ఉండదు. కాని సహాయం తీసుకునే విధానం మొదట మనకు ధైర్యం ఉండాలి. ధైర్యంగా ఒక అడుగు ముందువేస్తే బాబా ఎన్నోరెట్లు సహాయం చేస్తారు. కేవలం మనం ఆ అధికారంతో బాబాను మన వారిగా చేసుకోవాలి.

నేను సర్వశక్తివంతుడనైతే పిల్లలుఏమవుతారు?మాస్టర్ సర్వశక్తివంతులు కదా! సహజంగానే తండ్రి ఆస్తి పిల్లలదవుతుంది. మరి బాబా దగ్గర ఎలాంటి ఆస్తి ఉంది? శక్తులు,గుణాల ఆస్తియే శివబాబా ఆస్తిదానికిమనంయజమానులం. మాస్టర్ సర్వశక్తివంతులం. బాబా అన్నారు ఓ మాస్టర్ సర్వశక్తివంతులైన పిల్లలూ! ఏ సమయంలో ఏ శక్తి అవసరమో ఆ శక్తులను ఆజ్ఞాపిస్తే ఆశక్తి హాజరు కావాలి. మీరుమీస్వమానాన్నిగుర్తించండి. ఒకవేళ మీరు ఏ స్వమానం గుర్తు రాకపోతే కేవలం 'బాబానావాడు' అనేమాట గుర్తుచేసుకున్నప్పటికీ సంతోషంలో ఉంటారు.

మాస్టర్ సర్వశక్తివంతులైన మీరు ఒకవేళ నాలో సహనశక్తి లేనందున నేను ఫెయిలయ్యాను అనుకుంటే మనదైన సహనశక్తి సమయానికిఉపయోగపడనిచో లాభమేమిటి? అందువలన నా బాబా చేయించేవాడు అనే ఒక్క మాట గుర్తుచేసుకోండి. కర్మేంద్రియాలతో కర్మచేయించే నేను ఆత్మను. కావున యజమాని కర్మేంద్రియాలతో మంచిపనే చేయిస్తాడుకదా! దీనికై నేను నిమిత్తమయ్యాననుకోవాలి.

యోగం,కర్మ రెండింటియందు సమతుల్యత ఉండాలి. కర్మయోగియై కర్మచేస్తే వారి ప్రతి కర్మలో విజయం వారి జన్మసిద్ధ అధికారమవుతుంది. ■



# సత్యం శివం సుందరం

సత్యం శివం సుందరం అనే పాటను అందరూ చాలా ప్రేమతో పాడతారు.ఆ పాట విన గానే మనసు చాలా సంతోషంగా అనిపిస్తుంది. మరి అలా ఎందుకు అనిపిస్తుంది. మనసు ఆ సత్యం శివం సుందరుడైన పరమాత్మతో ఏకాగ్రమైతే ఆనందానుభూతి కలుగుతుంది.

మనం జీవితంలో సంతోషంగా ఉండాలని ఎన్ని ప్రయత్నాలు చేసి ఎంతో శ్రమపడుతుంటాం కాని ఇప్పుడు మనకు స్వయంగా ఆనందసాగరుడు, ప్రాణేశ్వరుడైన పరమాత్ముడు ఖాళీయైన మన ఒడిని సంతోషమనే సంపదలతో నింపుకునే దారి చూపిస్తున్నారు. మనకు ఎలా సంతోషంగా ఉండాలో తెలియదు. ఎందుకంటే అన్నిచోట్ల తిరగడం, నేను, నాది, వస్తువైభవాలు అన్నింటిలో సంతోషాన్ని వెతికేప్రయత్నం చేస్తుంటాం. ఎంత వెతికినా దొరకలేదు సరి కదా ఇంకా దూరమైపోతున్నాం.

ఇప్పుడు పరమాత్ముడే వచ్చి నా ప్రియమైన పిల్లలూ! సంతోష మనేది మీదగ్గరేవుంది,ఆ అను భూతిని ఎలాపొందాలో నేను మీకుచెబుతాను,కేవలం మిమ్మల్ని మీరు ఆత్మగా భావించి మీతో నా సంబంధాన్ని జోడించండి. మీది నాది తండ్రీ పిల్లల సంబంధం. మీరు నా పిల్లలైతే అసంతృప్తిగా ఎందుకున్నారు? కేవలం నాతో సంబంధాన్నిజోడించి మీ వాస్తవిక స్వరూపంలోవుండండి.

నేనెవరిని? ఎవరివాడిని? అని పరిశీలించుకోండి ఆనందసాగ రునిపిల్లలైనమీరు సంతోషం కోసంవెతకడమా?నా సంపదంతా మీదేకదా ! ఈ శివరాత్రికి అజ్ఞాన అంధకారమనే మేఘాల్ని తొల గించుకుని, మిమ్మల్నిమీరు ప్రేమించుకోవడం నేర్చుకొని, మీ శక్తుల్ని గుర్తించండి. సర్వశక్తి వంతుడైన నాతో సంబంధాన్ని జోడించి సంతోషమనే ఊయల ఊగండి. ఇదే యధార్థంగా శివ రాత్రి జరుపుకోవడం.

మనబుద్ధిని సంతోషమనే సంపదతో నింపుకొన్నపుడే సత్యం శివం సుందరమనే ఈపాట భావార్థం తెలుస్తుంది. మనం ఒక్క అడుగు ఆయనవైపు వేస్తే జీవితంలో స్వర్ణిమ సమయం ప్రారంభమవుతుంది.

చాలాకాలం విడిపోయిన వారిని కలుసుకున్నప్పుడు ఎంతో ఆనందమనిపిస్తుంది. ఆ ఆనందా నికి హద్దులేవుండవు స్నేహమనే పుష్పాలతో వారికోసం ఎదురు చూస్తుంటాం పరమప్రియుడైన పరమాత్మది కూడా ఇప్పుడలాంటి పరిస్థితే. ఆయనకల్పాంతంలో అంటే 5000 సం॥ తరువాత మనల్ని కలుసుకొని సంతోషమనే సంపదని పంచడానికి మన ముంగిట్లో నిలబడ్డారు. కేవలం ఇప్పుడు జ్ఞానమనే మూడవ నేత్రాన్నితెరిచి ఆ తండ్రిని చూడ గలిగితే మనం కూడా జీవితంలో ఆ ఆనందానుభూతిని పొంద గలుగుతాము. సమయం గడిచి పోయింది. 'ఇప్పుడులేకపోతే మరెప్పుడూ లేదు' అందుకే మానవాత్మలమైన మనందరం మేల్కొని ఆ పరమప్రియుడైన పరమాత్ముని గుర్తించాలి.■

**చెప్పుకోండి చూద్దాం !**

**మా తాత ఏటి అవతలికి వెళ్ళి మూడు ఎడ్లను తెచ్చాడు ఒకటి కరిగేది, ఒకటి తేలేది, ఒకటి మునిగేది. ఏమిటది?**

సమాధానం ఇదే సంచికలో...



**త్రిమూర్తి శివభగవానువాచ :**

ప్రేమసాగరుడైన తండ్రిని కలుసుకుంటూ ప్రేమతో 'బాబా' అంటూ ఆ ప్రేమలో లీనమవ్వాలి.

ఈ లవలీనస్థితి అన్ని విషయాలను సహజంగా సమాప్తంచేస్తుంది.

సంజయుని కలం నుండి

# యోగీ జీవనం



పరమాత్మస్మృతిలో ఉండి మిగిలినవిషయాలన్నీ మర్చిపోవడమేయోగం. ఎంతగా మీరు పరమాత్మను ప్రేమతో,సంలగ్నతతో, తపనతో స్మృతిచేస్తారో అంతగా మీ యోగం శక్తివంతమవుతుంది. యోగంమనస్మృతిపైఆధారపడుట వలన ఆస్మృతితో మనస్థితి తయారవుతుంది.

చెడుపద్ధతిలో ఎవరైనాసంపాదించినా, చెడుకర్మలలో అనగా జూదం, తాగుడు, భ్రష్టకర్మలలో ఉపయోగిస్తే దాని ఫలితం ఏమవుతుంది? భార్యాపిల్లలు, తల్లి తండ్రి ఎవరూ సహకరించరు, ఆ కర్మలకు శిక్ష నేనొక్కడినే అనుభవించాలి.నాకర్మలు నాతోవస్తాయి. నాకర్మలకు బాధ్యుడను నేనుఅని తెలిసినపుడు అలాంటి వ్యర్థకర్మలు చేయరు. ఈ విషయాన్ని మనం ధృడంగా చేసుకున్నచో మన జీవితంలో చాలా పరివర్తన వస్తుంది. దీనితోబాటు యోగి జీవితంకూడా ఉండాలి.

యోగమైతే మీరునేర్చుకుంటూ యోగాభ్యాసం కూడా చేస్తున్నారు. కేవలం అరగంటకోసమే కాదు నేను ఆత్మను జ్యోతి బిందు స్వరూపాన్ని, పరమాత్మ శాంతి సాగరుడు, ఆయన సంతానమైన నేను శాంతిస్వరూపం అనుకోవడంతోపాటు యోగీజీవితం కూడాఉండాలి.మనజీవితవే యోగమయం కావాలి. యోగీ జీవితంలో నియమాలను జీవితాంతం ఆచరించాలి.

చాలామంది మాకు వృద్ధాప్యంవచ్చాక ఈ భోగవిలాసాలన్నిటిని వదిలేసి భగవంతుని గుర్తుచేస్తామంటారు. కాని ఇది అసంభవం. ఎందుకంటే బాల్య యవ్వనాలలో వచ్చిన అలవాటు వృద్ధాప్యంలో వదులుకోవడం కష్టం. మనిషి ఏ కర్మనైతే రోజూ చేస్తూ ఉంటాడో అది అలవాటై పోతుంది. ఏఅలవాటు ధృడంగా అవుతుందో అది వదలడం కష్టం. దారాలను త్రెంచడం తేలిక కాని ఆ దారాలు తాడుగా అయితే దానిని త్రెంచడం కష్టం.అలాగే మనలో మంచిచెడు అలవాట్లు ఎలా తయారవుతాయి? మనం ఏ కర్మలైతే చేస్తున్నామో వాటితో మన అలవాట్లు సంస్కారాలు తయారవుతాయి.

చాలామంది చెడుమాటలు మాట్లాడడం వలన కొట్లాటలు పెరిగిపోతాయి. మీరిలా ఎందుకు మాట్లాడారని అడిగినపుడు ఏంచేయను, నేనూ అనుకోలేదు కాని నోటినుండి బయటికి వచ్చేసిందంటారు. అలా ఎందుకు జరుగుతుందంటే అలవాటు వలన అంటారు. అలవాటు అనడం వారి స్వభావంకాదు.

మరి మనిషి ప్రధమస్వభావం పవిత్రత. అంతరాత్మ వారిని హెచ్చరిస్తుంది కాని వినరు.చెడుకర్మలు అలవాటుగా చేసుకుంటారు. మనుషులు నా స్వభావం అంతే అని అంటుంటారు కాని వారి మూలస్వభావంఅదికాదని వారికి తెలియదు.మూలస్వభావం మనం పరమాత్మసంతానం. ఆయన పరమ పవిత్రుడు. మనం ఆయన సంతానమైనందున పవిత్రతాస్వరూపులం. అందువలన యోగసాధనతో మూల స్వభావాన్ని జాగృతం చేసుకోవాలి.

మనుషులు సమయం గడిచిపోతుందనుకుంటారు. నిజానికి సమయం వెళ్ళిపోవడంలేదు. మనవేవెళ్ళిపోతున్నాం. ఇదే విధంగా మనం ఆనందం అనుభవించామనుకుంటావే కాని మరోవైపు ఆనందాలు మనను అనుభవిస్తున్నాయని అర్థం చేసుకోము. మనం తినే ఆహారాన్ని పళ్ళునములుతాయి. నేటికి 25 సంవత్సరాల ముందు మనపళ్ళు ఎలా ఉన్నాయో నేడు అలాలేవు మరి బలహీనమయ్యాయి కదా!

ఏదైనా అలవాటైతే వదలడం

కష్టమవుతుంది అందుచేత రోజూ మన కర్మల పైన శ్రద్ధపెట్టవలసిన అవసరం ఎంతైనావుంది. రేపటి నుండి దీనిపై శ్రద్ధపెడదామను కుంటే రేపటికి ఆ అలవాటు ధృఢ మవుతుంది. యోగసాధనతో పాటు మనజీవితం కూడా యోగీ జీవితంగా కావాలి. ఎందుకంటే రెండింటికి పరస్పరంలోతైన సంబంధంవుంది. యోగంఅంటే పరమాత్మ స్మృతిలో మనసును స్థిరంగా ఉంచడం. కావున పరమాత్మ స్మృతిలోఉండిమిగిలిన విషయాల న్నిటినీ మరచిపో వడమే యోగం. పరమాత్మను ప్రేమతో సంలగ్నతగా తపనతోచేస్తే మీయోగం శక్తివంత మవుతుంది.

జీవితంలో కష్టాలు పరీక్షలు వస్తాయి కాని మీరు పరమాత్మను గుర్తుచేసేందుకు ఒక సమయం నిర్ధారించుకోండి. పరమాత్మ స్మృతి ఎల్లప్పటికీ చేయాలి, బ్రహ్మోము హూర్తంలో తప్పక చేయాలి. ఆ సమయంలో ఏ కార్యవ్యవహా రాలుండరాదు. ప్రతిదినం ప్రాతః కాలంలో ఈ సాధనచేస్తుంటే మీరుముందుకు వెళ్తుంటారు.

పరమాత్మ స్మృతిలో వికారాలు తొలగి జీవితం నిర్వికారమవు తుంది.జీవితంలో యోగంతో ప్రయోగంచేసి, మీరు పొందిన శక్తిని పరిస్థితులు వచ్చినపుడు ఉపయోగించి జీవితంను యోగీ జీవితంగా చేసుకోవాలి.■

## మహాశివరాత్రి



పంచతత్వాలు పావనం అయ్యే పవిత్రమైనరాత్రి
ఆసురీ సంస్కారాలను పారద్రోలేరాత్రి
అలసిపోయిన పాత్రదారులు సేదదీరేరాత్రి
స్వయం పరమాత్ముడే భువికి దిగివచ్చినదివ్యమైనరాత్రి
మానవులు పవిత్రమై దేవతలయ్యేరాత్రి
ఆత్మ పరమాత్మలు కలుసుకున్నరాత్రి
విశ్వంలో సుఖ శాంతులు విరబూసేరాత్రి
అజ్ఞాననిద్రలో నిదురించే వారిని మేల్కొలిపేరాత్రి
కలియుగానికి స్వస్తి , స్వర్గానికి స్వాగతంపలికేరాత్రి
యోగులంతా మేల్కొనే యోగ్యమైనరాత్రి
అందరి జీవితాలు పరివర్తనచెందే పరమోన్నతరాత్రి
పదమా పదంభాగ్యశాలురుగా చేసేరాత్రి
కల్పంలో శుభప్రదమైన శుభఘడియలరాత్రి
మహాశివునిరాత్రి ! మహాశివరాత్రి

- బి.కె. అనుసూయ, అమరాపురం, అనంతపురం.

## నిరంతరం

ఈశ్వరీయ సంతానమే సృష్టి వృక్షానికి పునాది వేర్లు పూర్వజులు
ఈ అనంత నాటకంలో మొదటి పాత్రధారులు అగ్రజులు
మూలంనుండే చివరి ఆకువరకు అందును నీరు
మూలాన్ని వదిలి కొమ్మలు రెమ్మలు ఆకులు పుష్పాలు ఫలాలు
ఈ ఆకర్షణల్లో ఉంటే మారదు తీరు
నొప్పి అనిపించదు ఎలుక ఏదో ప్రాంతంలో ఊదికొరికితే



దేహాభిమానపు బీజం సమాప్తంకాదు
కేవలం వికారాలనే కొమ్మలను నరికితే
తీగలాగితే డొంకంతా కదిలినట్లు
బీజరూపుడైన తండ్రిని తెలుసుకుంటే
మొత్తం వృక్షజ్ఞానమే బుద్ధిలో ఉన్నట్లు
బీజంవేర్లు అందంగాఉండవుకాని బలమైనవి
ఇవే చెట్టు ఉనికికి ఎదగడానికి విలువైనవి
నిరంతరం తోడ్పడతాయి వృక్షం వృద్ధికి
ఆత్మ గుప్తం పరమాత్మ గుప్తం ఈ రెండింటి విలువ తెలిస్తే చాలు బుద్ధికి

- బి.కె. వేణుగోపాల్, నంద్యాల,కర్నూలు.



# సత్యాన్ని గ్రహించాలి

● రాజయోగిని గీతాబెహన్‌జీ, శాంతివనం.

మానవాత్మలు తమ మూల స్వభావం సత్యం, నిర్మలం, పవిత్రమైనవి. అందువలననే ప్రతి విషయంలోను సత్యాన్ని తెలుసుకోవాలనుకుంటారు. జీవనవ్యవహారిక రంగంలోని విషయాలు, కర్మసంబంధం, ఆంతరిక ప్రపంచానికిచెందినవికావచ్చు, సత్యాన్ని తెలుసుకోవాలనే ప్రయత్నంమాత్రం చేస్తారు.

దైనందిన జీవితంలో ప్రతిక్షణం ఏదో ఒకటి జరుగుతూ దానికి సంబంధించినవిషయంవ్యాపిస్తూ ఉంటుంది.మనకుసంబంధించిన ప్రతివిషయంలోని సత్యాన్ని మనం తెలుసుకోవాలనుకుంటాము. చాలామంది జరిగినసంఘటనను ఒకటికి నాలుగురెట్లు దాచిపెట్టే ఉద్ధేశంతో స్పష్టంగా చెప్పరు. ఏమీ లేదని సత్యంపై పరదావేస్తారు. ఇలా రెండురకాల మాటలు విన్నపుడు రెంటినీ మనం స్వీకరించలేము మన వివేకం అంగీకరించక తిరిగి మనం సత్యాన్వేషణలోకి వెళ్తాము.

జరిగినసంఘటన మన జీవితంతోనో లేక మనవారికి సంబంధించిన విషయమైతేనో మనం ఆవిషయలోతుల్లోనికి వెళ్ళి అసలు కారణం వెదికి సరైన నివారణ చేయాలనుకుంటాము.ఇతరులకు సంబంధించిన సంఘటనైతే కేవలం వివరాలు మాత్రం తెలుసుకొని దానిపై చర్చించి పనిపూర్తి చేస్తాము.

సత్యం తెలుసుకునేందుకు ఉత్సాహంచూపించి ప్రయత్నం చేస్తాము. సమయం, శక్తి, ధనం ఖర్చుచేసినంతగా, సత్యం తెలుసుకున్నతర్వాత దానివలన మనమేం నేర్చుకోవాలి ఏ జాగ్రత్తలు తీసుకోవాలి లేక మనలో ఏమి పరివర్తన చేసుకోవాలి అనే ఉత్సాహం చూపించి ప్రయత్నం చేయము. కొద్దికాలం తర్వాత అదంతా మరచిపోయితిరిగి మామూలు జీవితంలో పడిపోతాము.

సత్యాన్ని వెదకడంలో ఉండే ఉత్సాహం సత్యాన్ని సహజంగా స్వీకరించడంలో ఎందుకు చూపము.దానితో జీవనవిధానం వ్యవహార విధిని అనుసరించక అవే పొరపాట్లు చేస్తుంటాము. నిజానికి మననం చేసి స్వయాన్ని పరిశీలించుకొనే విషయాలివి.

సత్యం నిప్పులాంటిది. నిప్పుతో ఆడుకోవడం సహజంకాదు. సత్యం కఠోరమైనది. నిద్రించేవారికి మేలుకొలిపేవారు నచ్చరు. ఇంకా

## జ్ఞానపదులు

జీవితమంటే పరీక్షనయ్యా -
ఫలితాలకెందుకు తొందర .
కానున్నది కాకమానదయ్యా -
కర్తవ్యం మరువకు ముందర .
మగ్గిన మామిడిపండు చూస్తే -
సువాసన వెదజల్లుతుందికదా .
అనుభవ సుగాంధాన్ని చిలకరిస్తే -
వార్ధక్యంకూడా వరమౌతుంది కదా .



- బి.కె. ప్రేమ్
మోండామార్కెట్, సికింద్రాబాద్.

మనుషులు వారికి విరుద్ధమవుతారు. అందువలన చరిత్ర చెబుతోంది సత్యంచెప్పిన వారిని మనుషులు హతంచేశారు. శిలువ వేశారు, విషమిచ్చారు. బహుశ మనం కూడా వారిలాంటి వారిమే. మనం సత్యాన్ని వెదుకుతామే కాని స్వీకరించము.

నేడు మన సత్యస్వరూపాన్ని మనం మరచిపోయాము. ఈ కళ్ళకు కనిపించేదంతా శారీరిక ప్రపంచమైనా దానినే సత్యంగా భావించిఅందులోపడిపోయాము. అందువలన భౌతికప్రపంచంలోని సత్యాలను తెలుసుకునేందుకు ఎక్కువగా ప్రయత్నించం. ప్రకృతి సత్యాలను తెలుసుకొని మనం చాలా సాధనాలు సౌకర్యాలు ఏర్పరచుకుంటాముప్రతివస్తువునూ ఇంకా ఎక్కువ క్వాలిటీగల అతి స్వచ్ఛమైనదిగా తయారుచేస్తూ పరస్పర సంబంధాలలో కూడా అదేపద్ధతితో బాహ్యఆడంభరాన్ని పెంచుకొంటాము. ఒక్కోసారి దగ్గరవుతూ ఒక్కోసారి దూరమవుతుంటాము.

జీవితంలో ప్రపంచానికి కేంద్ర బిందువు మానవాత్మలైన మనమే, మన సత్యస్వరూపాన్ని తెలుసుకోనంతవరకూ ఉన్నతిని పొందలేము. మిగిలినవన్నీ విశేషంగా తయారుచేస్తామే కాని మన జీవితంలో విశేషతను ఉన్నతంగా చేసుకోలేము. నేడు వస్తువులు, వ్యవస్థలు, పద్ధతులు, గుణసంపదలను చక్కగా చేయగలిగాము అన్నీచేస్తున్నామేకానిమనగుణాలు, కర్మలు, స్వభావసంస్కారాల సంపదను చక్కదిద్దుకోలేక పోతున్నాం దీనివలన మనం అసంతృప్తితో సంతోషంలేకుండా చివరకు బాధ పడుతుంటాము. నిజానికి ప్రపంచాన్ని సౌకర్యాలతో సంపన్నంగా బంగారులంకలా చేశారేకాని స్వయాన్ని వికారీ వాసనలతో నింపిరావణులయ్యారు. బంగారు ద్వారక కావాలనుకున్నామంటే దేవతల ప్రపంచం తయారు చేయడమే. కాని స్వయం దేవతలుగా కానందున బంగారు లంకను తయారుచేసి కూర్చున్నాము.

మన జీవితంలో ఆచరణయందు సత్యతను స్వీకరించడం ఎంత అవసరమో ఆలోచించాలి. మనిషి మనసులో మొట్టమొదట నేనుఎవరిని?అని తెలుసుకోవాలన్న కోరికకలిగింది. దీనికి జవాబు చెప్పేందుకు అనేకమంది చింతనచేసి తమతమ అభిప్రాయాలను వెలువరించారేగాని చివరికి సత్యం పరమాత్మనే చెప్పారు. కావున స్వయంగా పరమాత్మ ఇపుడు బ్రహ్మద్వారా మీరు ఆత్మలు, చైతన్యశక్తులు శరీరంలోఉంటూ శరీరమునుండి వేరైన అభౌతిక అలౌకిక శక్తులు అన్నారు.

ఈ సత్యం లక్షలు, కోట్లమందికి చెప్పవచ్చును, లక్షలమంది అర్థం చేసుకుంటున్నారు కూడా కాని సత్యాన్ని స్వీకరించి ఆత్మిక స్మృతిలో ఉండడం, ఆత్మికదృష్టితో ఆత్మ చింతనచేస్తూ ఆత్మధర్మంలో ఉండి కర్మచేయడం, ఆత్మాభిమానిగా జీవించడంకోసం అడుగుముందుకు వేయడం లేదు. కోట్లలో ఏకొద్దిమందో తయారవుతారు. స్వయాన్ని పరివర్తనచేసుకొని ఆకర్షణలు ఆటంకాలమధ్యనిశ్చయబుద్ధిగలవారిలో కూడా ఏ ఒక్కరో ఉంటారు.

నేడు ప్రపంచమంతా ధర్మ మార్గం, విజ్ఞానమార్గంలోని సత్యం తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు.శతాబ్దాలనుండిలక్షలుకోట్ల మంది జీవితం యొక్క కఠినమైన మార్గాల రహస్యాల అన్వేషణలో ఉన్నారు. ఇపుడు స్వయంగా పరమాత్మ బ్రహ్మ ముఖకమలము ద్వారా అన్ని సనాతన సత్యాల జ్ఞానాన్నిస్తున్నారు. కావున వాటిని తెలుసుకొని ఆ సత్యస్వరూపమయ్యేందుకు మనమెంతవరకు శ్రద్ధపెడుతున్నాము గమనించుకోవాలి.

సత్యంగ్రహిస్తే సత్య స్వరూపంగా అయ్యేందుకు అలసటలేని తీవ్రపురుషార్థం అవసరం. దీనితో పాటు ధైర్యంకూడా కావాలి. విత్తనం నాటాక వెంటనే ఫలితం లభించదు.విత్తనాన్ని మట్టిలోకలిపి

ఎరువు,నీరు పోశాక కూడా విత్తనం విడిపోవడంలో,చిగుళ్ళు పుష్పించిఫలించేందుకుసమయం పడుతుంది. అంతవరకూ మనం సహనం వహించి రోజూ విత్తనాన్ని తడుపుతూ ఉండాలి.

ఇదేవిధంగాప్రతివిషయంతోను సత్యం ఒకవిత్తనం లాంటిదే. జీవితమనే భూమిలో కర్మయనే కృషితో సత్యమనే బీజాన్నివేసి, నిత్యం సత్సాంగత్యమను సద్గుణాల ఎరువువేసి, యోగమనే వేడినిస్తే సత్యం అంకురించి ఆత్మిక ఫలాన్ని స్తుంది.మంచిఫలితాలనుపొందేం దుకు సత్యంఅంటే సద్గుణాలున్న విత్తనానికి మరి నిత్యఅధ్యయనం, తపస్స,ఆధ్యాత్మిక పురుషార్థం అవసరం. ఈ అత్యవసరమైన పరిశ్రమలో మనం ఎక్కువలో ఎక్కువ ఆలోచనలు, వాక్కు, కర్మ సమయం, సంపదనేశక్తిని ఉప యోగించి సఫలం చేసుకోవాలి.

మనలో అన్నిటికన్న పెద్ద బలహీనత సత్యాన్ని తెలుసుకున్న తర్వాత దానిని జీవితంలో చరి తార్థం చేసుకునే ప్రయత్నానికి మనం సిద్ధంగాలేము. అలాంటి ధృడమైన మనోబలం మన సత్య స్వరూపాన్ని రోజూ అనుభవం చేసుకొని పరమాత్మప్రేమలో మునిగి తేలినపుడే వికసిస్తుంది.

పరివర్తన అనేది ప్రపంచ నియమం అంటారు. ఇచట ఏదీ స్థిరంగా నిరంతరం ఉండేది కాదు. ప్రతివస్తువు కొత్తది పాతదిగా అవుతూనేఉంటుంది.మనంప్రకృతి సంబంధంలోవచ్చి సతోప్రధానం నుండి తమోప్రధానమయ్యాము. మన సంబంధసంపర్కాలు ప్రవృత్తి సమాజం అంతా సత్యానికి దూరమై పతితమవుతూ వచ్చింది.

సత్యాన్ని జీవితంలో ధారణ చేయాలని కోరుకుంటే ఎలాంటి సాంగత్యంలో ఉన్నా కూడా మనకు కేవలం సత్యమైనవారి రంగే అంటుతుంది. మనం స్వయంగా సత్యము చైతన్యమైనవారం, ఆనంద స్వరూపులం. మనసా వాచా కర్మణా మనసత్యము పవిత్రమైన ఆత్మిక స్వరూపం యొక్క చింతనలో ఉంటే వ్యవ హారికజీవితంలో భౌతిక ప్రపంచ సత్యాలను ధారణచేస్తే ఆత్మిక శక్తి వస్తుంది. ఇదేవిధంగా సత్యము సుందరమైనశివునిసర్వోత్తమమైన శక్తిఅనేది మననచింతనతో ఆయన గుణాలరంగు అంటడం వలన ఆత్మ శక్తిశాలియవుతుంది.

సత్యాన్ని అన్వేషించే కృషి విజయవంతమవ్వాలంటే సత్యాన్ని జీవితంలో ధారణచేసే పురుషార్థం చేయడం అవసరం. ఒక సత్యాన్ని అన్వేషించాక శాంతచిత్తమైన మనసుతో దృష్టిపెట్టి లోతుగా ఆలోచిస్తే సత్యం యొక్క గొప్ప తనాన్ని ఎక్కువగా గ్రహించగలం. కేవలంవర్ణించడంవలన సత్యాన్ని ధారణచేసే యోగ్యతరాదు. వర్ణించడంలో వాచాశక్తి నష్ట మౌతుంది. అందువలననే ఉన్నత మైన అలౌకికఅనుభూతులను గుప్తంగా ఉంచాలంటారు. కాని ఇతరులరహస్యాలలో ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ అనేకమందికి చెప్తూ ఉంటే శక్తిహీనమై సత్యాన్ని ధారణ చేసేశక్తిఉండదు.

విశ్వచక్రంలో ఇపుడు మహా పరివర్తన సంపూర్ణ పరివర్తన సమయం నడుస్తోంది. పరమాత్మ వచ్చి బ్రహ్మాముఖకమలం ద్వారా సంపూర్ణ సత్యాలను స్పష్టం చేస్తు న్నారు. ఇది సత్యాన్ని అన్వేషించే సమయంకాదు. పరమాత్మ ద్వారా చెబుతున్న సత్యాలను వివేకంతో అర్థంచేసుకొని ఆచరించే సమయం.

ఆచరణను సత్యంగా శ్రేష్టంగా చేసుకోవాలంటే ఆ పరమాత్మపైన సంలగ్నత అవసరం. మన సమయం, సంకల్పం, శ్వాసలను



**త్రిమూర్తి శివభగవానువాచ :**

ప్రేమలో లీనమైన పిల్లల సమూహమే తండ్రిని ప్రత్యక్షం చేస్తుంది. ' నేను బాబాబిడ్డను బాబా నావాడు ' అనే సాధనచేస్తూ సంకల్పాలన్నింటిని ఈ పవిత్రమైన సంకల్పంలో లీనంచేయ్యండి.

అంతరంగం శీర్షిక

# ఆరంభం

● బి. కె. సాంబమూర్తి, పరకాల,వరంగల్.

మనం నిత్యం జీవితంలో ఎన్నో నూతనంగా కార్యవ్యవహారాలు 'ఆరంభం' చేస్తుంటాము. ఆరంభంలో ఉత్సాహం ఉల్లాసం ఉరకలేయడం సహజం. అందుకే అంటారేమో ఆరంభశూరత్వం అని.

కొందరు విద్యార్థులు కొత్తగా కాలేజిలో ఫస్ట్ర్యాంక్ తెచ్చుకోవాలని ఆరంభంలో చదువుపట్ల ఆసక్తితో వుంటారు. కాలేజిలో ఆకతాయి కుర్రాళ్ళతో సాంగత్య దోషంలోపడి చదువులు అంతగా సాగవు. కొత్తగా కాలేజిలోచేరిన ఆరంభంలోవున్న అభిరుచి తగ్గడానికి మరోకారణం చుట్టూవున్న ఆకర్షణలు అంటే సినిమాలపట్ల వ్యామోహం, ఇలా రకరకాలు కారణాలు.

కొందరు కొత్తగా వ్యాపారాలు ఆరంభం చేస్తారు. 50 % తగ్గింపు అని కస్టమర్లకు ఆకర్షణలు, మరి కొందరు ఒక్కటి కొంటే మరొకటి ఉచితం అని ఆరంభశూరత్వంతో రాను రాను వ్యాపారంలో దివాలా తీస్తారు.దీనికికారణం వ్యాపారంలో వుండాల్సిన మెలుకువలు, నిర్వహించవలసిన విధానాలు తెలియకపోవడం. విద్యాభ్యాసానికి, వ్యాపార అభివృద్ధికైనా కావల్సింది సరియైన ప్రయత్నం.

అదే విధంగా ఆధ్యాత్మిక రంగంలో కూడా సరియైన సాధన పురుషార్థం అవసరం. మనిషిలో ఆధ్యాత్మికచింతనఅనేది మనసులో భక్తిభావంతో ఆరంభం అవుతుంది. భక్తిలో ఎన్నిరకాలుగా శాస్త్రాలు, పురాణాలు, కథలు, స్వాములు గురువుల ఉపదేశాలు వింటూ వింటూ అసలు ఏది సత్యమైన భక్తి మార్గమో అర్థంకాక అవగాహన లేకుండా భక్తుడు ఆలోచనలతో అయోమయంలోపడుతున్నమాట నిజం. అయితే మనిషికి భక్తిభావం కలుగుటయే ఆలస్యం ఇక భక్తి ఆరంభం అయితే ఇక ఆగేది లేనే లేదు. ఎవరేది చెబితే అది వింటూ ఆ మార్గంలో తన ప్రయాణం ఆరంభం చేస్తాడు.

ఒక ఊరికి కొత్తగా వెళ్ళిన ఓవ్యక్తి ఫలాన సర్పంచ్‌గారి ఇల్లు ఎక్కడా అని అడుగుతాడు. ఒకరు సర్పంచ్‌గారి ఇల్లు గుడిప్రక్కన అని అంటే, మరికొందరు ఆ ఇల్లు రచ్చబండ దగ్గర అని ఒకొక్కరు ఒకొక్క దారిచెప్తూ పోతారు మరి ఆ స్వామి ఏదారికి వెళ్ళాలి గోదారికా? అంటే అంతా అగమ్య గోచరంగావుందిభక్తిమార్గం.అసలు ఈ కలికాలంలో భక్తి స్థిరత్వంలేని భక్తి,భక్తునిభావనలను వక్రీకరించి వ్యాపారంగా మారిందనుటలో తప్పగా భవించకండి. దర్శనానికి, కొబ్బరికాయకు, అర్చనకు, అభిషేకానికి అన్నిటికీటిక్కట్లే అన్నీ ఇక్కట్లే.

అసలు భక్తునికి ఆరంభంలో భక్తి అపారంగావుంటుంది.అలాంటి వారికి భక్తియొక్క అసలైన అర్థం పరమార్థం వివరించగల గురువు కావాలి. గురువు అంటే అతనిపట్ల గురి, అంటే విశ్వాసం కలిగేలాగా వుండాలి. ద్వాపరయుగంలో ఒక్క పరమాత్మని నిరాకార పరం జ్యోతిని శివలింగరూపంలో పూజించారు. అది నిజమైన భక్తి అంటారు. వాస్తవంగా ఆలోచిస్తే పుణ్యభూమి భరతఖండంలో భక్తులకు కొదవలేదు.

భక్తిపరాకాష్టకు చేరితే ఆ భక్తుని మనసు జ్ఞాన అన్వేషణకు దారితీస్తుంది. మరి అలాంటి పరమభక్తాగ్రేసరుడు మన పితాశ్రీ రాజర్షి బ్రహ్మాబాబా. నిజమైన భక్తునికోసంభగవంతుడుఎదురు చూస్తూ వుంటాడు. భక్తునికి భగవంతునికి అనుసంధానమే పురుషోత్తమ సంగమయుగం.

సత్యమైన భక్తులకోసమే పరమభక్త జనులకోసమే లీలా మానుషా వేషధారి పరమాత్మని సంగమయుగం ఆరంభం అయినది. సంగమయుగ ఆరంభంలో చాలామంది ఉత్సాహంతో బాబా పిల్లలుగా అయ్యారు కాని రాను రాను ఉత్సాహం తగ్గినందువలన శివబాబా అంటారు పిల్లలూ! ఆరంభంలోని బాల్యంరోజులు మరిచిపోవద్దు అని అంటాడు.■

# వర్తమాన పరిస్థితులు

● రాజయోగిని గోపిబెహన్‌జీ, లండన్.

ఒక్క క్షణం బాబాస్మృతిలో మనం స్థూలప్రపంచం నుండి సూక్ష్మప్రపంచానికి వెళ్ళిపోతాము. మనకు స్వతంత్రత సూక్ష్మప్రపంచంలోనే ఉంది. వర్తమాన సమయంలో ఎలాంటి ఛాలెంజ్‌లు మనముందున్నాయని నన్ను ప్రశ్న అడిగితే సాక్షియై మూడువిషయాలుగమనించాను.

ఒకటి ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని చూస్తే ఈ ప్రపంచంలో ఇప్పుడు కోవిడ్ నడుస్తుంది. దీని వెనుక ఒక విషయం దాగివుంది. అది స్వచ్ఛత. అన్నింటిని స్వచ్ఛంగా వుంచాలి. చేతులు కడుక్కోవాలి దూరంపాటించాలిప్రపంచమంతా క్లీనింగ్ జరుగుతుంది. సత్యయుగానికి ముందు ఈ శానిటైజేషన్ జరగాల్సిందే. ఎవరికైనా కొవిడ్ వచ్చిందంటే అది చివరి స్టేజ్‌కి ముందుగా మానసిక అలజడి మొదలవుతుంది.

సంకల్పాల్లో బలహీనత మన గురించిమనంచెడుగా ఆలోచన చేయడం, పరిస్థితుల్లో అతిగా స్పందించడం అంటే లోపల వైరస్ జాగృతమై బయటి వైరస్‌ని ఆకర్షిస్తుంది. లోపలఅలజడి ఆధారంగా చివరికి వైరస్ పట్టుకుంటుంది. వైరస్ లోపలికి వచ్చేదారిపేరు బలహీనత.

ఇప్పుడు సమయంతోపాటు మానసిక అలజడి బలహీనతలు ఉండకూడదు. అంతరంగంలో మనసు, బుద్ధి రెండింటిలో కూడా స్వచ్ఛత అవసరం. మనసుకు బుద్ధికి చాలా లోతైన సంబంధం వుంది. వర్తమానంలో స్వచ్ఛత, శుభ్రత సత్యత ఉండాలి. ఇవన్నీ ప్రాపంచిక రీతిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. వినాశనం మొదలైందా అని అడుగుతారు. వినాశనం ఎప్పుడో మొదలైంది ఇప్పుడు ఋణాలను తీర్చుకునే సమయం. ఒక చిన్న వైరస్ మన బలహీనతల్ని తొలగించుకోవడానికేనిమిత్తమైంది.

రెండోవిషయం అలౌకిక పరివారంలో అంతిమ లక్ష్యం పవిత్రత. మరి పవిత్రతలోకూడా సంపూర్ణత, సంపన్నత. అందరూ రేస్‌లో కూడా ఉన్నారు. బయటి ప్రపంచంలో పరుగుపందెం మొదలు పెట్టినప్పుడు ఇరువైపుల ప్రేక్షకులు చాలా ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతారు, శుభభావనల సహయోగంతో ముందుకెళ్ళగలుగుతారు. లక్ష్యానికి దగ్గరలో వున్నప్పడు 10% దూరమే ఉన్నప్పడు దాన్ని చేరుకోవడానికి 90% శ్రమ పడాల్సి ఉంటుంది. అందులో మనం ఒంటరిగా వుంటాం. నేను చేరుకోవల్సిందేనని స్వయం ఏకాగ్రతతో ముందుకెళ్ళాలి అప్పుడు ఎవ్వర్నీ చూడకూడదు, ఎలాంటి సంకల్పాలు చేయకూడదు. కేవలం లక్ష్యంపైనే దృష్టిఉండాలి. ఇదే 'ఒకేబలం-ఒకే నమ్మకం'అనే స్థితి.

ఎలాంటిపరిస్థితివున్నాఎవరైనా మనను ఇష్టపడినా ఇష్టపడకపోయినా, సహయోగమిచ్చినా ఇవ్వకపోయినా వారిపట్ల ఒక్క వ్యర్థసంకల్పం కూడా రాకూడదు. సూక్ష్మరూపంలో సంకల్పాలు చివరికి బంగారుసంకెళ్ళవుతాయి. ఈ అంతిమస్థితిలో బాబానుండి దూరం చేసే విషయాలను వదిలివేయాలి. మన ఋణఖాతాలను సరిచేసుకోవాలి. లేదంటే డ్రామా తప్పనిసరిగా మన ఖాతాలను లెక్కిస్తుంది.

ఇప్పుడు సరిచేసుకోకపోతే అంతిమసమయంలో అన్నింటిని పూర్తిచేయాల్సిందే. లేకపోతే పదవి తగ్గిపోతుంది. లెక్కలు చూసుకోవడమంటే లోపలనుండి సాక్షియై మననుమనం గమనించుకోవడం. నాలో ఎలాంటి వ్యర్థమైన అసత్య ఆలోచనలు వస్తున్నాయి? నాలో ఎలాంటి భావాలున్నాయి, ఇంకా నేను సమర్పణ చేయలేదు కాని

అంతిమలక్ష్యాన్ని చేరుకోవాలంటే పూర్తిగా సమర్పణబుద్ధివుండాలి.

జానకీదాదీజీ విల్‌పవర్ చాలా శక్తివంతంగా వుండేది. దాదీజి ప్రతివిషయంలో స్వయంగా సెట్ చేసుకునేవారు చివరిలో అది కూడా వదిలివేసి బాబా, డ్రామా ఎలా నడిపిస్తే అలా నడిచారు.సంపూర్ణ సమర్పణబుద్ధితో ఎలాంటి రియాక్షన్ దాదీలోచూడలేదు. సంపూర్ణ సమర్పణ బుద్ధివుంటేనే విజయం సిద్ధిస్తుంది. ఇది చాలా లోతైన విషయం.

ఇప్పుడుఋణఖాతాలు సమాప్తం అవుతున్నాయి. మనం సాక్షియై బాబాతో వుంటాము.బాబా బిందువైనా సింధువుకూడా. బాబా పతితపావనుడు గనుక బాబాతోకూర్చుంటే సహజంగానే బుద్ధిలో చాలా విషయాలొస్తాయి. బయటికొచ్చిన విషయాలను 'సింధువు' అనగా సాగరంలో కలిపేసి 'బిందువు' పెట్టేయాలి. ఒక్క బిందువులో చాలా లాభంవుంది. బిందువుతో పాత ఖాతాలు సమాప్తమవుతాయి బిందువుతోనే పుణ్యఖాతా జమ అవుతుంది.

మన సంపూర్ణ సతోప్రధానస్థితి మనముందే ఉంది. ట్రాఫిక్‌జామ్ అయితే 2ని॥ దారికూడా 2 గం॥లు పడుతుంది. అలాగే ఇప్పటి సమయానుసారంగా మన సంకల్పాలనే ట్రాఫిక్‌జామ్‌తో మనసు, బుద్ధి భారమై యదార్థమైన గమ్యానికి దూరమౌతాము.

ఈ సమయం వ్యర్థమైన ఆలోచనలు చేయడానికి కాదు. సాక్షిస్థితిలోవుండి సింధు- బిందువైతే చాలాఅద్భుతాలు చూస్తాము. ఇపుడు అందరి ఋణ ఖాతాలు సమాప్తంచేసుకోవల్సిందే దీనికై ఎక్కువగా ఆలోచించవలసిన అవసరంలేదు. కాని ఇప్పుడు పురుషార్థం, స్థితిపైన శ్రద్ధ వహించాలి. మనస్థితి ఎలావుండాలంటే మనల్ని ఎవరైనా గుర్తుచేస్తే వారి స్థితికూడాఉన్నతంగా తయారయ్యేవిధంగా వుండాలి. మనలో వ్యర్థం, అనవసరమైన ఆలోచనలు భావనలువుంటే ఎంతో డిస్‌సర్వీస్ జరుగుతుంది.

*మనమందరం పరమాత్ముని పరివారంనకు చెందినవారం అని గుర్తుంచుకోవాలి. పరమాత్ముడు ప్రేమసాగరుడు. ఒకే కుటుంబానికి చెందిన ఉత్తమ సోదరులు ఎలాగయితే ప్రేమతో మెలుగుతారో అలాగే మన వ్యవహారంలో ప్రతి ఒక్కరిపట్ల ఈ విధమైన ప్రేమ ఉట్టిపడాలి. విశ్వమానవ సౌభ్రాతృత్వపు భావాలు, ప్రేమ మన మనసులో కలగనంతవరకు మనం మధురతను, స్థిర ప్రశాంతతను పొందలేము. ఈ జ్ఞానం లేనికారణంగా ఎన్నో ఘర్షణలు జరుగుతున్నాయి. ఒకరిమీద ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. ఈ సోదరభావం బంధాలు బలపడటం వలనఅందరూఒక్కత్రాటిపైనడుస్తారు.*




**– రాజయోగిని జయంతి బెహన్‌జీ.**

లోపలంతా వ్యర్థం తిరుగుతోందంటే మనసును శుభ్రం చేయలేదని అర్థం. పవిత్రతా ధారణతో ఇతరులకు సహయోగమివ్వాలి. పవిత్రతా ధారణఅంటే దయాభావన.

ఇప్పుడు పూర్తిగా ఈశ్వరీయగుణాలతో అందరికి సహయోగమిచ్చి ముందుకు నడిపించాలి. అప్పడు సహజంగానే ముందుకు వెళ్ళగలుగుతాము మనం ఒంటరిగా గమ్యంవరకూ చేరుకోలేము సహయోగంతోనే చేరుకుంటాము. పరివారంలోఎలాంటిసహయోగం కావాలో గమనించి దయాదృష్టి స్వచ్ఛభావన, అనాసక్తభావనతో ముందుకు నడిపించాలి.

క్షమాభావం, పవిత్రతాధారణతో పరివర్తనా శక్తి ఉత్పన్నమవుతుంది. అలౌకిక పరివారంలో ఇది మన కర్తవ్యం. నేను ఏదోచేయాలి, నేనే చేశాను,ఈరెండు సంకల్పాలతో దూరంగా ఉండాలి. సేవచేసి నేనుచేశాననే భావన సూక్ష్మ

## మేరాబాబా



ఓ బాబా! మేరాబాబా! ప్యారాబాబా శివబాబా
పరదాను తొలగించుకుని పరంధామం నుంచి
విశ్వమనే స్టేజిపైవచ్చి విశ్వకళ్యాణం చేశావు
సుందరమైన నీరూపాన్ని జిలుగువెలుగులతోనింపి
మాలోవున్న మాయపొరను తొలగించావు
నీ జ్ఞానశక్తితో అబలలను సబలలుగా చేసి
సృష్టికే అతిరథ మహారథులుగా చేశావు
అడిగేవారిగా కాకుండాఅధికారి కావాలని
అజ్ఞాకారివై ఆజ్ఞలను జారీచేశావు
ధైర్యసాహసేలక్ష్మిఅని ధైర్యవంతులుగా చేసి
జ్ఞానలక్ష్మినితెచ్చి బుద్ధిలోన కూర్చోపెట్టావు
తండ్రికి తగిన పిల్లలుగా తయారుచేసి
సంగమయుగాన్నే శ్రేష్టడైమండ్‌యుగంగా చేశావు

- బి.కె. వరలక్ష్మి , వనస్థలిపురం, హైదరాబాద్.

భారమై ఖాతా తయారవుతుంది. ఈరెండు సంకల్పాలనుండి ఫ్రీ అయితే చాలాతేలిగ్గా వుండగలం. మనసు ఫ్రీగావున్నవారు స్వచ్ఛంగా కూడా వుంటారు. ఇప్పుడు సమయానుసారంగా మనసును విశ్రాంతిగా స్వచ్ఛంగా వుంచుకోవాలి. ఒలింపిక్స్‌లోని ఒక ఆటలో పెద్దకర్ర సహాయంతో జంప్‌చేసి లక్ష్యాన్ని దాటుతారు. కర్ర సహాయం తీసుకుంటారు.

అలానే శ్రేష్టసంకల్పాలు, కర్మలు, సేవ కర్రలాంటివి అవి జంప్ చేయడానికి సహాయం చేస్తాయికాని నేనేచేశానని అనుకుంటే అహం వస్తుంది. వాటినికూడా వదిలేస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటాం. ఏంచేసినా బిందువు పెట్టేయాలి. బిందువులో బాబా విశేషతలున్నాయి. ఎన్నో భావాలు, భావనలున్నాయి 84 జన్మలకోసం బాబానుండి వారసత్వం లభిస్తుంది.

స్వ పురుషార్థంలో రెండు విషయాలొస్తాయి. ఒకటి అకస్మాత్తుగా స్పందించడం రెండు నిరాశ. పడటం. ఇప్పుడు సమయానుసారంగా ఈరెండు పరీక్ష పేపర్లు నడుస్తున్నాయి. మనల్ని మనం యోగీ, మంచిపురుషార్థి అనుకుంటాం కాని ఏదైనా జరిగితే అకస్మాత్తుగా స్పందిస్తుంటాం. మరి అలా ఎందుకు జరుగుతుంది? ఇప్పటివరకూ మన మనసులో వ్యర్థం నిండివుంది.

ఋణాలు పూర్తిచేసుకోవాల్సిందే, ఇంటికి వెళ్ళాలంటే మనసు స్వచ్ఛంగా క్లియర్‌గా వుండాల్సిందే. విధి మనముందుకు చాలా విషయాలను తెస్తుంది. మన మనసులోవున్న విషయాలు బయటికి వస్తాయి. ప్రస్తుతం మనంమనసును చాలా లోతుగా పరిశుభ్రం చేసుకోవాలి. పాత దృశ్యాలు ఎవరి స్వభావ, సంస్కారాలనైనా మనం నోట్‌చేస్తే అవి మనబుద్ధిలో ఫిక్స్‌అయ్యాయి. కనుక వాటిని తొలగించాలి.

ఆత్మిక అనుభూతి పరమాత్మ అనుభూతిలోనే స్వతంత్రత వుంది. మనమందరం నామ రూపాలనే దేహ భ్రాంతితో తిరుగుతున్నాము. అందుకే ఆ విషయాలే మనసులో నోట్‌చేస్తుంటాము.మనలో నామ రూపాల దేహభ్రాంతి తొలగిపోతే ఇతరులవిషయాలు పట్టించుకోక అన్నీమరచిపోతాము.ఈ మరిచి పోవడంలోనే చాలా లాభంవుంది. మనమేమైనా పొరపాట్లు చేస్తే మనల్ని మనం క్షమించుకోవాలి. మరచిపోవాలంటే మళ్ళీ ఆ పొరపాటు చేయకూడదు. ఇప్పుడు మరచిపోయేశక్తిని పెంచుకొంటే శ్రమఅనిపించదు.

గమ్యంఎదురుగా కనిపిస్తుంటే మన స్థితిపై చాలా శ్రద్ధవుండాలి. ఏదోవిధంగా మన మనసు శాంతంగా ఉన్నతమైన శ్రేష్ట భావనల్లో వుండాలి. ఎందుకు? ఏమిటి? అని పాతవిషయాలు సంస్కారాల్లో మునిగి వ్యర్థ విషయాల్లో చిక్కుకోకూడదు. ఓర్పు, సహనంతో సర్దుకుపోవాలి. స్వచ్ఛతలోనే మన రక్షణవుంది. ధృడసంకల్పాలతో మనలోవున్న వ్యర్థవిషయాలు సమాప్తం చేసుకోవాలి.■



# మనసాసేవ



● బి.కె. ఉషా బెహన్‌జీ, మధువనం.

మనమంతా చాలా సేవలు చేసి అనేకరకాల విధానాలను అనుసరించాం. కాని సూక్ష్మంగా శక్తినిచ్చేసేవ 'మనసా సేవ'. సమయం పిలుపు అనండి లేదా అవసరం అనండి బాబా చెప్పినట్లు నలువైపులా రోజు రోజుకూ సమయం సున్నితంగా అవుతున్నది. సమయంలో విధానాలుమారుతుంటాయి. బాబాను కలుసుకునే విధానం మారినట్లే సేవావిధానం మారుతుంది.

ఇప్పటివరకూ మనం స్థూల రూపంలో ప్రదర్శనలు, మేలాల ద్వారా చాలాసేవలు చేశాం. ఇపుడు రాబోయే సమయంలో వాచా సేవసాధనాలు కూడా పని చేయవు. అపుడు మనసాసేవనే ఏకైకఉపాయం. అందువల్ల బాబా ఇపుడు మనసాసేవలో నంబర్ వన్‌గాఅయ్యే అవకాశాన్నిస్తున్నారు. మనకు ఫైనల్‌లో లభించవలసిన మార్కులు ఈ మూడింటిపైనే లభిస్తాయి. ఇపుడు మనసా సేవ ఎలా చేయాలనేదే విషయం.

అన్నిటికన్నా మొదటి విధానం శుభభావన, శుభకామనలతో వుండటం. రెండవది భావనతో వాతావరణాన్నితయారుచేయడం మూడవది స్థితి.

శుభభావన శుభకామనలకై మన సంకల్పాలలో ఎంత స్వచ్ఛత ఉంటే అంత మన శుభభావన అందరికీచేరుతుంది. సంకల్పాలు, భావనలు రెండింటికీ లోతైన సంబంధంఉంది.వ్యక్తి ఆలోచనను అనుసరించే అతని భావన తయారవుతుంది. కావున శుభభావనకై స్వచ్ఛమైన సంకల్పాలు చేయాలి.

శుద్ధసంకల్పాలసంపద మురళి నుండి లభిస్తుంది. మురళీని ఎంతచక్కగా అధ్యయనం చేస్తే అంతగా మనవద్ద స్వచ్ఛమైన సంకల్పాల స్టాకు వృద్ధిఅవుతుంది. సంకల్పశక్తి ద్వారా మన భావనలు ఇతర ఆత్మల వరకూ చేరుకోవాలి. కాని వారి బుద్ధి ఎన్నోచోట్ల బిజీగా ఉన్నపుడు మన భావనలను వారు అందుకోలేరు. ఎందుకంటే భావనలను ప్రవహింపచేసేటపుడు మనలో అన్నిటికన్నా పెద్ద విఘ్నం వ్యర్థ సంకల్పం వస్తుంది. అందువలన ఈ వ్యర్థం కూడా ఒక విధమైన అపవిత్రత అంటారు.

మీరు పవిత్రసంకల్పాలు చేస్తూ పవిత్రమైన భావనలను ప్రవహింప జేసే ప్రయత్నం చేస్తున్నపుడు మనలో ఒకవేళ వ్యర్థంవస్తే భావనలనుచేరనివ్వదు. రెండవది ఒకవేళ నాలోని స్థితి శక్తివంతంగా లేకపోతే ఉదా:బాబా చాలాసార్లు వైర్‌లెస్ గురించి చెబుతారు. ఒక వేళ దానికెపాసిటీ ఎక్కువ దూరం వెళ్ళేలాలేనపుడు ఎంతవరకు చేరుకుంటుంది? వారివరకు చేరుకోలేదు.చాలాసార్లు పిల్లలు ఇతరులకు ఇవ్వాలనే పొరపాటు చేస్తుంటారు. మనం సూక్ష్మ మనసాసేవ చేస్తున్నపుడు అది చేరుకోనపుడు సమయం వ్యర్థమైపోతుంటుంది. అందువలన దీని సరైన విధానం మనం మనసూక్ష్మ అవ్యక్త ఫరిస్తా స్వరూపంతో సూక్ష్మవతనానికి వెళ్ళి అచట ఎవరికి నేను ఇవ్వాలనుకున్నా నేను ఆ సంకల్పాలను బాబాకి ఇచ్చేయాలి. బాబా పవర్ హౌస్ కదా నాశక్తి అయితే తేడా ఉంటుంది మరి ఆయనశక్తిలో తేడా వుండదు.

మిగతా 31వ పేజీలో...



**త్రిమూర్తి శివభగవానువాచ :**

బాబా ప్రేమలో 'నేను, నాది' అనేది సమాప్తమయ్యేలా లీనమవ్వాలి. జ్ఞానం ఆధారంగా బాబాయొక్క స్మృతిలో లీనమైతేనే సంలగ్నతతో బాబా సమానమవుతారు.



# అలౌకిక అనుభవం



● రాజయోగిని బోలిదాదీజీ.

బోలిదాదీ లౌకిక నామం దేవి. బాబా దాదీజీకి 'అలసట లేనిసేవధారి' అని వరదానం ఇచ్చారు. 'బోలిభండారి' అని మురళీల్లో మహిమచేసేవారు. దాదీజీ లౌకికంలో ఎన్నోకష్టాలకు ఓర్చుకుని బంధనాల్ని తెంచుకుని తనలౌకికపుత్రి మీరా సహితంగా యజ్ఞప్రారంభకాలంలోనేసమర్పితం అయ్యారు. యజ్ఞంలో చిన్నపిల్లల్ని సంభాలించడానికి మొదట్లో నిమిత్తంగా ఉండేవారు. తరువాత బాబా భండారి పూర్తిబాధ్యతలు దాదీజీకి అప్పగించారు. తన అంతిమ శ్వాస వరకూ అందర్నీ సంతృప్తి పరుస్తూ అందరి ఆశీర్వాదాలు తీసుకుంటూ పూర్తి బాధ్యతలు నిర్వహించారు. దాదీజీ 9ఫిబ్రవరి2007లో ఈ భౌతిక దేహాన్ని వదిలి అవ్యక్తవతనవాసి అయ్యారు.

బి.కె.బోపాల్‌భాయ్‌జీ బోలి దాదీజీ గురించి తన అనుభవాన్ని ఈ విధంగా చెబుతున్నారు.

యజ్ఞంలో భోలిదాదీజీకి చాలా విలువవుంది. బాబా ప్రేమగా 'బోలిభండారి'అని పిలిచే వారు. దాది జానికీజీ, బోలిదాది ఒకేరోజు యజ్ఞంలో సమర్పితమయ్యారు. బోలిదాదీ ఆదిరత్నం. దాదిలోనిగుణాలను చూసి భండారీ బాధ్యతలను బాబా అప్పగించారు. నాక్కూడా 40 సం॥లు దాదితో ఉండే సౌభాగ్యం లభించింది.

విశ్వకిశోర్ దాదా అవ్యక్తమైన తర్వాత ఒకటిరెండు సంవత్సరాలకే నేను యజ్ఞంలో వచ్చాను. నాకు బోలిదాదీజీతో అనుబంధం వుండేది. బోలిదాదీ అందరికంటే ముందే అమృతవేళ భండారి (కిచెన్)లోకి వచ్చేవారు. అందరూ వెళ్ళిన తరువాతే వెళ్ళేవారు. బోలి దాదీగారు బాప్‌దాదా మరియు దాదీలు భోజనంచేసిన తరువాత తనుచేసేవారుఇది బోలిదాదీలోని గొప్ప ప్రత్యేకత.

ఒకసారి బాబా వతనంలో సందేశీపుత్రిని అమ్మాయీ! బోలి దాదీని భోజనం రుచిచూసిందా అనిఅడిగిరమ్మని పంపించారు. దాదీజి భోజనం రుచిచూస్తే దాంట్లో ఉప్పలేదు. అపుడు బోలిదాది బాబా మీకంటే ముందు నేనెలా భోజనం రుచిచూడను? అని బాబాను అడిగారు. అపుడు అమ్మాయీ! నీకు బాప్‌దాదా భోజనంలో ఎలాంటి లోటు ఉండ కూడదని ముందే రుచిచూడ్డానికి పర్మిషన్ఇస్తున్నారని చెప్పారు. ఇది ఎంతగొప్ప విలువ.

దాదీజీ అంతప్రేమతో మన స్ఫూర్తిగా భోజనం తయారుచేసే వారు. ఎంతపెద్ద మహారథులు చెప్పినా ఎన్ని ఉపన్యాసాలు విన్నా మనసు మారడం అతికష్టం కాని భోజనంలో ఎంత శక్తివుందంటే అది మనలోని ఆలోచనలను శక్తిశాలిగా చేస్తుంది. అలాంటి భోజనం తయారుచేయడానికి నిమిత్తమైన దాదీగారికిఎన్ని ఆశీర్వాదాలు లభిస్తాయి.

బోలిదాదీ ఎప్పడూ కూడా చేయను, వీలుకాదు అని చెప్పే వారుకాదు. కొన్నిసార్లు మేము రాత్రికి ఆలస్యంగా వచ్చేవాళ్ళం. ఒకవేళ ఏదైనా కారణంతో భోజనం తక్కువపడితే మేము నలువైపులాచూసి దాదీజీకి చెబితే భోజనంలేదు అనవద్దని కిచెన్‌లో అన్నిచోట్ల తిరిగి అన్ని పాత్రలు మూతలుతీసి చూసేది. ఒకవేళ లేకపోతే చాలా ప్రేమగా వెన్నతినమనిచెప్పేది. దాదీజీ మాటలతోనేకడుపు నిండిపోయేది. ఆకలి అనిపించేదికాదు. చాలా సంతృప్తి అనిపించేది. దాదీజీ ఎప్పడూ అసంతృప్తిపడే వారుకాదు. చివరినిమిషం

వరకూ అందర్నీ సంతృప్తి పరిచే వారు.

జ్ఞానసరోవర్‌నుండి సుభాష్ భాయ్‌జీ బోలిదాదీతో కలిసి 20 సం॥లు సేవచేశారు. దాదీతో తన అనుభవం ఇలా పంచుకున్నారు.

ఒకసారి బోలిదాదీ ఆరోగ్యం సరిగాలేదు. ఈ విషయం 1990 నాటిది. దాదీజీని డాక్టర్ అహ్మదాబాద్ తీసుకెళ్ళమన్నారు. కాని బోలిదాదీ మధుబన్ వదిలి వెళ్ళడానికి ఇష్టపడలేదు. ఆ సమయంలో అవ్యక్తబాప్‌దాదా మిలన్ జరుగుతుంటే బోలిదాదీజీని బాప్‌దాదాతో మాట్లాడించడానికి తీసుకెళ్ళారు. బోలిదాదీ బాప్‌దాదాను గట్టిగా పట్టుకుని బాబా నన్ను అహ్మదాబాద్ పంపిచవద్దు నేను వెళ్ళను అన్నారు. బాప్‌దాదా చాలా ప్రేమగా బోలిదాదీ తల నిమురుతూ నీవెక్కడికి వెళ్ళాల్సిన అవసరంలేదంటూ బాప్‌దాదా దాదీజీకి టోలితినిపించి అంతా బాగైపోతుందన్నారు. తర్వాత ఉదయానికి దాదీజి సరైపోయారు.

బోలిదాదీజీకి బాప్‌దాదాపైన అచంచలమైనవిశ్వాసం, ప్రేమతో వుండేవారు.స్వయంగాపరమాత్మను కూడా తన ప్రేమతో బంధించింది. బాప్‌దాదా ఆ టోలీలో ఎంత ప్రేమ శక్తిని నింపారంటే దాంతో దాదీజీ తొందరగా కోలుకున్నారు.


**బోలిదాదీజీ అంతిమస్థితి:** ఇంత శ్రేష్టమైన దాదీజీ ఇంత తొందరగా వెళ్ళిపోతారని ఎవరూ ఊహించ లేదు. బోలిదాదీజీ ఎంతో సేవ చేశారు ఆమెఅంతిమక్షణాల్లో ఎలాంటి కష్టం లేకుండా సుఖ ప్రదంగా వుండాలని నేను అనుకునేవాడిని.అకస్మాత్తుగా ఒకరోజు దాదీజీ ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది. దాదీజీని వెంటనే గ్లోబల్‌హాస్పిటల్లో జాయిన్ చేశారు. మధుబన్ కిచెన్‌లో దేవ్‌భాయ్ భోజనం తయారుచేసుకుని దాదీజీ దగ్గరకివెళ్తే ఆమె దేవ్‌భాయ్ చేయిని గట్టిగా పట్టుకుని నేను అహ్మాబాదాబాద్ వెళ్ళను అన్నారు. అంటే బోలిదాదీజీకి తన అంతిమ సమయం గురించి అర్థమయింది.

డాక్టర్స్ దాదీజీని ఎలాగైనా అహ్మదాబాద్ తీసుకెళ్ళాలని నిర్ణయంతీసుకున్నారు.సాయంత్రం వరకూ దాదీజీ ఆరోగ్యం సరై పోయింది. దాదీజీ అందర్నీ కలుసుకున్నారు. దేవ్‌భాయ్‌జీ దాదీతో అహ్మదాబాద్ వెళ్ళి చూపించుకుని రావడం ఎక్కువ సమయం పట్టదని చాలా ప్రేమగా నచ్చచెప్పారు. కాని దాదీజీ మనసు అంగీకరించట్లేదు.

7.30ని॥లకు దాదిజీని అహ్మదాబాద్‌కోసం అంబులెన్స్‌లో తీసుకెళ్ళడానికి ఏర్పాట్లుచేశారు. దాదీజీ లోపలనుండి నేను శరీరం ఇక్కడే వదలాలని తీవ్రమైన కోరిక. అంబులెన్స్‌లో ఎక్కించేముందే దాదీజీకి వాంతులయ్యాయి. దాదీజీ అనుకున్నవిధంగానే ఈ పావనభూమియైనమధువనంలో

## శివస్మృతి

సత్యం శివం సుందరం
నిత్యం మిమ్మల్ని స్మరిస్తూ
మీ నివాసం పరంధామాన్ని తలుస్తూ
మమ్మల్ని మీరుఎంచుకోవడం మాభాగ్యం
మీ జ్ఞానమే మాకు కల్పానికి ఆధారం
ఏది జరిగినా విధిలో భాగం
తెలిసింది మీద్వారా ఈ రహస్యం
ఇది రావణాసురుని రాజ్యం
రానున్నది త్వరలో సత్యయుగీరామరాజ్యం
దేహానికి ఉంటుంది మోహం
దీనికి అసలైన విరుగుడు రాజయోగం
శివస్మృతి పరమ పవిత్రం
ప్రశాంత జీవితానికి అది ఒక మంత్రం
కర్మబంధనాలకు మిమ్మల్ని పాటిస్తాం
మీ పరిచయం అందరికీ తెలుపుతాం



- బి.కె. సత్యనారాయణ, రాంనగర్,సికింద్రాబాద్.

శరీరాన్నివదిలి బాబాదగ్గరకు వెళ్ళిపోయారు.

కొంతమంది శరీరబంధన నుండి విముక్తులవ్వడానికి బాబా ఇకచాలు ఇప్పడు మమ్మల్ని తీసుకెళ్ళు అని పిలుస్తారు. కాని బోలిదాదీజీ నడుస్తు తిరుగుతూ ఆడుతూ పాడుతూ ఎవరితోను సేవ తీసుకోకుండా ప్రకృతిని జయించి బాబా దగ్గరకు వెళ్ళిపోయారు.

**బోలిదాదీజీ శరీరంవదిలినతర్వాత బాబాసందేశం:**వతనంలోబోలిదాదీజీ అలంకరించుకుని బాబాదగ్గర కూర్చుంది. బాబా ఈ అలంకార మేంటి బాబాను అడుగుతుంది. అపుడుబాబా బచ్చీ!ఈ అలంకారం బాబాచేయలేదు. క్రింద పిల్లలు స్నేహం, ప్రేమ ఆశీర్వాదాలిస్తున్నారు ఈఅలంకారం అదే అనిచెప్పారు. బాబా దాదీజీని తన ప్రక్కన కూర్చో బెట్టుకున్నారు. దాదీజీ బాబా నేను మీకళ్ళముందు కూర్చుంటాను అన్నారు.

బాబా భోగుతినిపిస్తుంటే బాబా నేనే ముందు నీకు తిని పిస్తానన్నారు. బాబా దాదీజీకి, దాదీ బాబాకు తినిపించారు. శివబాబా అమ్మాయీ! చాలా సమయం నుండి బాప్‌దాదా దగ్గర ఉండా లనుకుంటున్నావు కదా! ఇప్పడు నిశ్చింతగా బాబాదగ్గర వుండు అన్నారు. ఆ విధంగా ఆ శ్రేష్టఆత్మ అయిన బోలిదాదీజీ యజ్ఞంలో చాలా చక్కనిపాత్రను పోషించి వెళ్ళారు.■



కథామృతం

## యుక్తి

సత్యంను మించి అసత్యం ఎపుడైనా మేలుచేయ గలదా? ఎవరికోసమైనా వారి మేలుకోసం చెప్పిన అసత్యం క్షమించగలదవుతుందా?సత్యానికి నిర్వచనం ఉన్నది ఉన్నట్లుగా చెప్పడమా లేక ఇంకేమయినా గుహ్యత ఉందా? ఇది సమయం, స్థానం, వ్యక్తి మరి పరిస్థితినను సరించి మారగలుగుతుందా? ఇలాంటి ప్రశ్నలు జిజ్ఞాసుల మన సులో ఉత్పన్నమవుతుంటాయి. దీనిగురించిన ఒక కథ .

ఒకసారి ఒకరాజుకు ఎలాంటి పరిస్థితులలోనూ అసత్యమాడని తన మంత్రిని పరీక్షించాలని భావించాడు. నిండు సభలో చక్రవర్తి తనచేతి గుప్పెట్లో ఒక పక్షిని తీసుకొని తన మంత్రిని అడిగాడు ఈ పక్షి బ్రతికిఉందా లేక చనిపోయిందాచెప్పమన్నాడు. ఈ చిత్రమైన పరీక్షా సమయం ఒకవేళ పక్షి బ్రతికి ఉందని చెప్తే చక్రవర్తిదాన్ని గుప్పెటలో నొక్కి చంపేస్తాడు. పక్షిచనిపోయిందని చెప్తే ఆయన తన పిడికిలి తెరచి పక్షిని ఎగిరిపోయేలా చేస్తాడు. మంత్రియొక్క రెండు సమాధా నాలూ అసత్యంగా చూపించే అవకాశం ఉంది. చివరకు మంత్రి నా ఒక్క అబద్ధంతో పక్షిప్రాణాలు రక్షింపబడతాయి కావున ఈ అబద్ధం కూడా నాకు ఇష్టమే అని నిర్ణయించుకున్నాడు.

అపుడు మంత్రి ఓ చక్రవర్తీ! నీ గుప్పెట్లో ఉన్నపక్షి చనిపోయిందని అన్నాడు. అలా అనినంతనే చక్రవర్తి పిడికిలి తెరువగా పక్షి ఎగిరిపోయింది.అపుడు చక్రవర్తి నీకు అన్నీ తెలసికూడాఈ వేళనీవు అబద్ధమాడావుకదా! అన్నాడు. అపుడు మంత్రి మహారాజా! నా ఈ అబద్ధంవలన ఈ నిర్ధోషియైన పక్షి ప్రాణం రక్షింపబడింది. కావున ఈఅబద్ధమాడినా నేను ఓడి పోయికూడా విజయుడనే అని జవాబిచ్చాడు. ఈ సమాధానానికి చక్రవర్తి చాలాసంతోషించి సభలో కూడా అతనిని ప్రశంసించాడు.

పై కథ చెబుతున్న నీతి ఏ మంటే మేలుచేసేందుకు ఆడిన అబద్ధం చాలాసార్లు సత్యంకన్నా మించినదవుతుంది. సత్యం సున్ని తంగా ఉంటుంది. ఇది వ్యక్తి, సమయం, స్థానం మరియు పరి స్థితిని పరిశీలించి నిర్ధారిస్తుంది. ఒక వ్యక్తికి అసత్యమైన విషయం వేరేవారికి మేలుచేసేదవుతుంది. దీన్ని లోతుగా ఆలోచించి అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.■

# సహాయం



● బి.కె. లక్ష్మిప్రసన్న, నిజాంపేట, మచిలీపట్నం.

భగవంతున్ని పేదలపెన్నిది అంటారు. ఆయన పేదల కష్టాలను తీరుస్తారని, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటారని అనుకుంటారు. కానీ కొంతమంది కష్టాలు అనుభవిస్తున్నవారు భగవంతుడు మనల్ని పట్టించుకోవడం లేదు. ధనవంతులకే సహాయం చేస్తాడు, కష్టాలు అనుభవిస్తున్నవారికే ఎక్కువ కష్టాలు పెడతాడని నిందిస్తూ ఉంటారు. కానీ ఇది సత్యంకాదు. ఎందుకంటే పురాణేతిహాసాల్లో భగవంతుడు భక్తులను ఆదుకున్నట్లు నిస్సహాయులను రక్షించినట్లు ఎన్నో తార్కాణాలున్నాయి.

ఉదాహరణకు దరిద్రాన్ని అనుభవిస్తున్న కుచేలుడు భార్య వామాక్షి కోరికమేరకు స్నేహితుడైన శ్రీకృష్ణుని వద్దకు సహాయం కోరి అటుకుల్ని బహుమానంగా తీసుకుని వెళ్ళాడు. అష్టైశ్వర్యాలతో తులతూగుతున్న శ్రీకృష్ణుడు మిత్రున్ని సాదరంగా ఆహ్వానించి సపర్యలుచేసి మిత్రమా! నాకొరకు ఏమి కానుకగా తెచ్చావు అని అడిగిమరీ గుప్పెడు అటుకులు తీసుకొనితిని అతనికి అష్టైశ్వర్యాలు ప్రసాదిస్తాడు.

అదేవిధంగా భక్తపోతన వ్యవసాయంచేసుకుంటూభగవంతుని నమ్మి ఆయన ప్రేరణతో భాగవతాన్ని రాశాడు. ఆయన తన కావ్యాన్ని రాజులకు అంకితమివ్వక తను నమ్మిన భగవంతునికే అర్పించాడు. తను ఎన్నికష్టాలను అనుభవించినా భగవంతుని సహాయం పొంది చరిత్రలో నిలిచిపోయిన ధన్యుడు.

అదేవిధంగా గజేంద్రుడు కూడా మొసలితో పోరాడేటప్పుడు భగవంతుని స్మరించడం వల్లే భగవంతుడు స్వయంగా సహాయం చేయడానికివస్తాడు. అలాగే ప్రహ్లాదుడుకూడా తండ్రి హిరణ్యకశ్యపుని చేతిలో ఎన్నిశిక్షలు అనుభవించినా అడుగడుగునా భగవంతుని సహాయంపొంది వారియొక్క స్వచ్ఛమైన భక్తిని లోకానికి ప్రత్యక్షం చేశారు. అందుకే వారు చరిత్రలో నిలిచిపోయిన మహానీయులయ్యారు.వారందరూభగవంతునికి భక్తునికి మధ్యగల దగ్గర సంబంధాన్ని,స్నేహాన్ని,ప్రేమను తమ కార్యాల ద్వారా భక్తిద్వారా మనకు తెలియ చేశారు.

భగవంతుడు దయాహృదయుడు ఎంతగాఅంటే ఆయన్ని ప్రేమతో సత్యమైన హృదయంతో ఒక్కసారి పిలిస్తే వెంటనే 'జీ హుజూర్'అంటాడు. అందుకే సత్యమైనహృదయంవున్నవారితో భగవంతుడు సంతృప్తి చెందుతాడని అర్థం. ఉదాహరణకు ఒకసారి పార్వతీదేవి స్వామీ ఎప్పుడు చూసినా మాయమవుతుంటారు అదేమని అడిగితే భక్తులకు సహాయంచేస్తూ వారిబాగోగులు చూడడానికి వెళ్తాను దేవీ అని అంటారు. అది ఎంతవరకు నిజం అనుకుని మహాశివుని శంఖించి ఒకభరిణెలో చీమను బంధించి ఆహారం ఏమీ పెట్టకుండా మూతపెట్టి ఇప్పుడు చూస్తాను ఈ చీమకు స్వామి ఎలా సహాయం చేస్తాడో అనుకుని శంకరుని కోసంఎదురుచూస్తూ ఉంటుంది.

కొద్దిసేపటికి శంకరుడురాగానే స్వామీ! మీ భక్తుల బాగోగులు చూసొచ్చారా? అని అడిగి నేనొక చీమను ఈ భరిణెలో మూత పెట్టి బంధించాను చూడండి. ఇప్పుడు అది ఎలాఉందో ఆహారం లేకుండా అని మూత తెరచిచూస్తుంది. చూస్తే ఏముంది అందులో ఒక బెల్లంముక్క తింటూ చీమ కనిపించింది. పార్వతీదేవి ఆశ్చర్యపోతుంది. అప్పుడు పార్వతి దేవి స్వామీ నన్ను క్షమించండి మీరు సర్వజ్ఞులు సకలప్రాణుల బాగోగులుచూసే దయాసాగరులైన మిమ్మల్ని శంఖించాను. నా

## పరమలక్ష్యం

భగవంతుడే సత్యం  వారి నామం శివం సుందరం
భగవంతునిచే పునః స్థాపనం సత్యయుగం
సత్యం అంటే సదాకాల శాశ్వతం అవినాశి అని అర్థం
సత్యంతో సత్యంగా ఉంటేనే సాధ్యం జీవన పరమార్థం
సత్యమైన హృదయులకే దాసోహం ఆ పరమాత్మ సైతం
వారిముందు తలదించుతుంది యావత్ విశ్వం
సత్యం స్వతహాగా అగును సిద్ధం అవసరంలేదు ఏ నిరూపణం
అంతిమవిజయం సత్యానిదే ఇదే పరమాత్ముని జ్ఞానం
శివం అంటే కళ్యాణకారి మంగళకారి శుభకారి సతతం
శివుడే ఆది అనాది దుఃఖహర్త సుఖకర్త నూరుశాతం
శివుడే సర్వోన్నతుడు సర్వ ధర్మ మాన్యుడు
శివుడే త్రినేత్రి త్రిమూర్తి త్రికాలదర్శి త్రిలోకనాథుడు
సుందరం అంటే సర్వశక్తులూ గుణాల సౌందర్యం
అపుడే కద సాధ్యం సులువుగ సృష్టిపరివర్తనా కార్యం
గుణాల అలంకరణతో మెరుస్తుంది ఆత్మయనే ముత్యం
త్రికరణ శుద్ధిగా పవిత్రతయే గుణాల ధారణకు పథ్యం
పైపైన చూస్తేకాదు అవగతం లోలోన దాగిన ఆంతర్యం
అనుక్షణం పిపాసియై సాగితే పొందగలం పరమలక్ష్యం

**- బి.కె. గోపాల్, డోన్,కర్నూలు.**

అజ్ఞానానికి క్షమించమని శంకరుని వేడుకుంటుంది.

చూశారా! భగవంతుడు దయాసాగరుడు అందుకే భగవంతున్ని నారుపోసినవాడే నీరుపోస్తాడు అనిఅంటారు. ఆపద్బాంధవుడు, అనాధ రక్షకుడు అనికూడా అంటారు. ఎవరు కష్టాల్లోవున్నా ఏదోరూపంలో సహాయం చేస్తూనే ఉంటాడు. మనం కష్టాల్లో ఉన్నామని ఆయన్ని నిందించకూడదు. విశ్వంలోనిమానవాత్మలంతా ఆయన సంతానమే, గొప్పవారిని ఒకరకంగా పేదవారిని మరో రకంగాచూడరు. అలా మనుషులుచూస్తారు.

అందుక నేదేవుడువరమిచ్చినా పూజారి వరమివ్వటం లేదు అంటారు. కానీ భగవంతుడు అలాచూడువచ్చిన భక్తులను, భక్తులు ధరించిన నగలు, వారు తెచ్చేటువంటి విలువైన కానుకలను నైవేద్యాలను కానీ పరిశీలించడు. భక్తుల అంతరంగాలను ఆత్మయొక్కశుద్ధతనుపరిశీలించి వరదానాలిస్తాడు.


కొంతమంది మనుషులు ఈ విషయం తెలియక భగవంతుని నిందిస్తూ ఉంటారు. ఆయన క్షమాసాగరుడు, ప్రేమసాగరుడు, దుఃఖహర్త,సుఖకర్త. ఆయన్ని మించి మన బాగోగులు చూసే వ్యక్తి ఈ ప్రపంచంలో మరెవరూ లేరు. రండి ఓశ్రేష్టాత్మలారా! ఒక్కసారి ఈ రాజయోగం నేర్చుకుని ఆ పరమాత్మతండ్రిపై అచంచలమైనప్రేమవిశ్వాసాలతో అంకితమవుదాం. ఇక జన్మజన్మల భాగ్యాన్ని తయారుచేసుకుందాం.

మనంఆయనకుసేవకులమైతే ఆయనే స్వయంగా మనకు సేవకుడయ్యాడు. భగవంతుడు మనకు సేవకుడవ్వాలంటే స్వచ్ఛమైన హృదయం, స్వచ్ఛమైన బుద్ధి, విశ్వకళ్యాణకారీ భావన కలిగి ఉండాలి. కనుక ఈ రాజయోగంతో భగవంతుని సహాయం ఎల్లవేళలా పొందుదాం.■



**త్రిమూర్తి శివభగవానువాచ :**

అనంతమైన ప్రాప్తులలో సంలగ్నమైతేనే భౌతిక ఆకర్షణలకు అతీతమై పరమాత్మప్రేమలో లీనమయ్యే అనుభవం పొందుతారు. మీ లవలీనస్థితి వాతావరణంలో ఆత్మిక సుగంధాన్ని వ్యాపింపజేస్తుంది.



# తపస్వీ

● రాజయోగిని ప్రకాశమణిదాదీజీ.

బాబా మనను పిల్లలూ! మీరు ఇప్పుడు సత్యమైన వజ్రంగా కావాలనే ముఖ్యమైన సబ్జెక్టు మనకుయిచ్చారు.అనగా సంపూర్ణ దైవీగుణాలు మనలో నింపుకొని సంపన్నంగా కావాలి. దానికై మీరు స్మృతియాత్రలోఉండాలని చెప్పారు. మరి మనం ఈ సబ్జెక్టులో ఎంత వరకు పాసయ్యాం? జ్ఞానులుగా అయ్యాము సేవలో కూడా చాలా సంలగ్నత ఉత్సాహం ఉన్నాయి. కాని మనలో సంస్కారాలను పరివర్తనచేసుకునే శక్తికావాలి. రాజయోగంలో అందరికీ అష్ట శక్తుల గురించి వినిపిస్తాం దీనిపై బాబా అనేకసార్లు మురళీలలో మీరు మాస్టర్‌సర్వశక్తివంతులు, ఏ క్షణం ఏశక్తిని ఆహ్వానిస్తే ఆశక్తి హాజరు కావాలని చెబుతూ వచ్చారు. మరి మనం అలాంటి శివశక్తులమా?

కావున ఇపుడుమనంపాత63 జన్మల వికారాలను వినాశనం చేసుకొని కర్మాతీతం కావడమే మన అంతిమ సబ్జెక్ట్.దీనితోబాటు త్యాగం చేసే వారిగాకండనిబాబా చెప్పారు. త్యాగం,తపస్య,వైరాగ్యం సేవ.మరిసేవలైతేజరుగుతున్నాయి కానిమిమ్మల్నిమీరుప్రశ్నించుకోండి నేను అనంతమైన వైరాగినా? అన్నింటికీ అతీతంగా అయ్యానా? అనంతమైనవైరాగ్యమనేలోతుల్లోకి వెళ్ళాలి.

ప్రతి ఒక్కరూ తమను తాము ప్రశ్నించుకోండి నాలోపల ఎంత వరకు పూర్తిగా త్యాగం వుందా లేక లోపల ఎలాంటి సూక్ష్మమైన వైరాగ్యం రానివ్వని వ్యర్థం ఉందా? లౌకికం, అలౌకికం ఏదైనా కావచ్చు. మంచి చెడు ఎవరైనా కానీ బాబాతప్ప ఇంకెవరితోనూ సూక్ష్మమైన బంధన లేదుకదా! మమకారంతో పాటు నాదిఅనేది ఉందా! సున్నితమై, నిర్లక్ష్యంతో , బద్ధకంగా మొండిగా ఉన్నానా! పరచింతనచేస్తూ నిశ్చింతతో పూర్తిగా త్యాగం చేశానా లేక నేను సంస్కారాలను పాలన చేసేతల్లినా! ఏంచేయను నాలోఈ బలహీనత ఉంది అని సమాధానం వస్తుందా!

బలహీనతలను రానివ్వవచ్చని ఏ మురళీలో ఉంది? మన ఈశ్వరీయ డిక్షనరీలో ఉందా! శ్రీమతంలో ఉందా? లేక బాబాతో నేను అర్థం చేసుకోలేదంటారా! చాలామంది నేను స్పష్టంగా చెప్తున్నాను నేను బలహీనురాలిని, బాబా నాలో ఇంతమార్చుకునే శక్తి లేదు అని బాబాకు జవాబిస్తారు కొంతమంది నేనుచాలా అలిసి పోయాను, బాబా దీనికన్నా నన్ను తీసుకొనివెళ్ళిపోబాబా, ఇంక నాకేమీవద్దు అని బాబాతో మాట్లాడుతుంటారు. మరి దీనిని ఆత్మిక సంభాషణఅంటారా?

నాకు ఆధారం నాబాబానే అనుకునే యోగానుభూతిని నింపుకోండి. మధురమైన తండ్రి స్మృతులలో ఇమిడి ఉండండి, లోతైన యోగ స్థితిని అనుభవం చేసుకోండి. అశరీరియై అశరీరి స్థితి ఎలా ఉంటుందనే అనుభవం చేసుకోండి.ఒకవేళ సూక్ష్మంగా మీలోని పాతసంస్కారాలు, లోపాలున్నాయని ఏమాత్రం గుర్తించినా దాని పరివర్తనకై బాబా విధిని తెలియజేశారు. వాటినిపేపర్‌పైవ్రాసిబాబాముందు పెట్టి క్లియర్ చేసుకుంటే బుద్ధి భారందిగిపోతుంది. మరల ఆసంస్కారాలకు లోనుకాకుండా వుంటారు.

ఎవరైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే అలాంటివారు ఎల్లప్పటికీ బాబా హృదయంనుండి జారిపోతారు కావున ఇపుడు ఏ విఘ్నాలైనా పరిస్థితులైనా ఎదుర్కొనేలాంటి తపస్యను మీలో పెంచుకోండి. ఇపుడు మీ ఇష్టాన్ని వదిలి బాబా ఇష్టంపై నడవండి. బాబా శ్రీమతమే జీవితానికి సత్యమైన అలంకారం.■

అంతరంగం శీర్షిక

# సంభ్రమం

● బి. కె.భారతి, బిహెచ్ఇఎల్ ఎన్క్లేవ్, సికింద్రాబాద్.

సంభ్రమం అంటే ఆశ్చర్యం, ఉద్వేగం,దిగ్భ్రాంతి.జీవితంలో ప్రతిక్షణం,ప్రతిదినం సంతోషకర, బాధాకరమైన సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే ఎన్నో పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. కాని అన్ని పరిస్థితులనూధైర్యంగా ప్రశాంతముగాఎదుర్కునే వారే ఎలాంటి పరిస్థితినైనా సహజంగా తీసుకుని జీవితాన్నిఆనందంగా అనుభవిస్తూ తమతోటివారిని కూడా ఆనంద పడేలా చేయగలరు.

సృష్టిలో చిన్న పెద్ద ఎన్నో రక రకాల ప్రాణులు, లక్షలాది జీవులు, నిత్యం మనిషి కాలిక్రింద పడి నలిగిపోతుంటాయి. అందులో చిన్న చిన్న చీమలు ఒకదాని కొకటి సహకరించుకుంటూ ఆహారం యొక్క కణకణాన్ని లాక్కుంటూ వెళ్లి కొంత తిని కొంత దాచుకుంటాయి. వాటికున్న ఆ పొదుపు, జాగ్రత్త చూస్తే ఎంతో 'సంభ్రమం' అనిపిస్తుంది. ఇది మనుషులకు కూడా ఉంటే ఎంతో బావుంటుంది. వాటి నుండి మనం నేర్చుకోవలసింది చాలా ఉంది.

వైజ్ఞానికులు తమలోని ప్రతిభను నలుగురికీ అందించాలన్న సదుద్దేశ్యంతో ప్రయోగశాలలో ఎన్నో ప్రయోగాలుచేస్తూ తమ జీవితాలనే అర్పిస్తారు. తిండి నిద్రలను త్యాగంచేసి తాము కోరుకున్న దానిని సాధించేవరకూ వదలరు. వారి తపన చూస్తే ఆశ్చర్యమన్పిస్తుంది. వారి త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్నాం, వందసంవత్సరాల క్రితం విద్యుశ్శక్తి లేదు టి.విలు, కంప్యూటర్లు ఎచట ఉన్నాయి? నాటికి నేటికి ఎంతమార్పు. ఆలోచిస్తే సంభ్రమాశ్చ ర్యాలకు లోనుకాక తప్పదు.

ఉత్కంఠతో చివరిలో ఎవరు గెలుస్తారోనన్న ఒత్తిడిని పెంచుకొని చూసే వీరాభిమానులలో ముఖ్యంగా వృద్ధులు ఆ ఒత్తిడిని భరించలేక గెండెపోటు తెచ్చుకొని ప్రాణాలు వదిలేవారు కూడా ఉంటారు. ఆటను ఆటగా కాక తమ గెలుపు ఓటముల సమస్యగా భావించడం ఆశ్చర్యమన్పిస్తుంది. ఇది ఒక మానసిక బలహీనత తప్ప మరేమీకాదు. మరి కొందరు అకస్మాత్తుగా లాటరీలో బంపర్ డ్రా తగిలేసరికి ఎంతో సంభ్రమాశ్చర్యాలకులోనై భూమిపై వారికి కాలునిలువదు.

మనిషిగుణాలతోనే గొప్పవాడవుతాడు కాని ఉన్నతాసనంపై కూర్చున్నందువలన కాదు. కస్తూరి పరిమళం దానంతట అదే వ్యాపించుట దాని స్వభావం. వింత ఏమంటే ఆ పరిమళం తననుండే వస్తుందనిఆమృగానికితెలియదు. ఇది ఆశ్చర్యకరమైన విషయం కదా! అలానే ప్రపంచానికి చెందిన ప్రాచీన వింతలు ఏడు అందులో మన దేశంలోని తాజ్‌మహల్, చైనాలోని గ్రేట్ వాల్ ఆఫ్ చైనా. పూవుపుట్టగనే పరిమళిస్తుందంటారు. అలానే నేడు బాల్యం నుండే పిల్లలు ఎంతగొప్ప బాలమేధావులున్నారో గిన్నీస్‌బుక్ఆఫ్ రికార్డ్స్‌లో తెలుసుకోగలం. ఇవన్నీ వింటున్నా చదువుతున్నా ఎంతో ఆశ్చర్యమనిపిస్తుంది.

జీవితమనేది ఒక సంగ్రామం. చివరి వరకూ ధైర్యంగా పోరాడే పటిమఉండాలేకాని పిరికితనంతో మధ్యలోనే వెనుదిరగరాదు. సంఘర్షణలను ఎదుర్కోవాలేకాని ప్రతిచిన్న విషయాన్ని గోరంతలు కొండతలుగా చేసి భయపడి పారిపోవడం పిరికితనం, జీవితం కల కాదు దీనిని సత్యంగాభావించాలి. లక్ష్యంలేనిజీవితం వ్యర్థం. లక్ష్యసాధన కోసం ఎన్ని అడ్డంకులు వచ్చినా ఉత్సాహంగా ఎదుర్కోవాలే కాని ఉద్వేగం పనికిరాదు.

**ఉదా:** గాంధీజీ న్యాయవాది అయిఉండీ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో కష్టనష్టాలు బాధలను

ఓర్చుకొని ఎలాంటి ఉద్రేకాలకు లోనుకాక శాంతి అహింసలే ఆయుధంగా భరతమాత సంకెళ్లను విడిపించగలిగారు.

లోతుగా ఆలోచిస్తే పుక్కిటి పురాణాలనాటి మనుషుల అమాయకత్వం లోతుగా నైతిక మానవతా విలువలగూర్చి ఆలోచించనివ్వలేదు సరి కదా ముందేం జరుగుతుందో ఉత్కంఠను కలుగజేసింది. అలానే రామాయణం ఒకవైపు రాముని పట్టాభిషేక మూహూర్తం మరోవైపు కైకేయి వరాలు దశరథుని దిగ్భ్రమకు లోనుచేసి శాపం కూడా కలగలిసి ఆయన మరణానికి కారణమయ్యాయి.

నిద్రలోకూడా ఒకోసారి సుషుప్తావస్థలో మనంఊహించని కలలు కంటూ అకస్మాత్తుగా ఉలిక్కిపడిలేచి ఇలాంటి కల వచ్చిందేమిటాయని సంభ్రమాశ్చర్యాలకు లోనై దిన చర్యలోపడి కొద్దిసేపటికే మరచి పోతాం. అది భ్రమో, నిజమో అర్థం కాని పరిస్థితికి లోనవుతాం.

ప్రేమకు మారుపేరు తల్లి. కొడుకు ప్రపంచానికి యజమాని కావచ్చు కాని ఎన్ని జన్మలెత్తినా తల్లి ఋణంతీర్చుకోలేడు. పుట్టిన నాటినుండి ఎన్నోబాధలకోర్చి పెంచి పెద్దచేసి వారికాళ్లపై వారు నిలబడేలాచేసి ఒకస్థాయికి వచ్చేందుకు కారకులైన తల్లిదండ్రులను చాలామంది పిల్లలు వారి మంచి చెడ్డలను పట్టించుకోక వృద్ధాశ్రమాలపాలు జేయడం ఎంతో విచిత్ర మన్పిస్తుంది.

*ప్రస్తుత ప్రపంచంలో అధర్మం తాండవిస్తోంది.ప్రేమ, మధురత, ప్రశాంతత ఎక్కడా కనిపించట్లేదు. ఇవి ఉన్నచోట ప్రేమ, సహభావం, సోదరభావం స్వతహాగా ఉంటాయి. అప్పుడు భ్రష్టాచారం, లంచగొండితనం, నల్లబజారు, కల్తీ వ్యాపారం మొదలైనవి రూపుమాసిపోతాయి. అప్పుడు వస్తువులను కాల్చేయడం భీభత్సం సృష్టించడం, రాళ్ళు విసరడం వంటివి జరుగవు. మనమంత ఒక్క పరమాత్ముని పిల్లలమే అని గ్రహించని కారణంగా ఇదంతా జరుగుతుంది. విశ్వపితను మరిచిపోయి ఆత్మికస్థితిలో లేకపోవుటమే ఇందుకు మూలకారణం క్లుప్తంగా చెప్పాలంటే ఆత్మికస్థితి, పరమాత్ముని స్మృతి, సోదభావాన్ని జాగృతిచేసి సత్సంబంధాలను మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది.*



**– రాజయోగిని చంద్రిక బెహన్‌జీ.**

స్నేహబంధం అన్ని బంధాలలో చాలాగొప్పది ఆబంధాన్ని నిలుపుకోగలిగే వారే నిజమైన స్నేహితులు. ధనసంపాదనలోపడి భాగ్యం కలిసిరాగా ఆ నషాలో స్నేహాన్నే ఋణంగా పెట్టేవారిని చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఈనాడు ఎక్కడ చూసినా విన్నా కొన్నిదేశాలు ఉగ్రవా దాన్ని పెంచి పోషిస్తూ ఎన్నో హింసాకాండలకు గురి అవడంచూస్తే ఇదా మనిషి సాధించిన ప్రగతియని ఆశ్చర్య మన్పిస్తుంది.

భక్తులు భగవంతుని ఎన్నోరకాలుగా కీర్తిస్తూ ఆ భక్తిభావనలో లీనమై పరవశిస్తారు. భగవంతుడెపుడో వస్తాడంటారు.కాని ఎపుడు వస్తాడో తెలియదు.యాత్రలు చేస్తూ ఎక్కడదొరుకుతాడా అని వెదుకుతుంటారు.సుఖంగా ఉన్నంతకాలం గుర్తుచేయం కాని ఏవైనా కష్టాలు, వచ్చినపుడుమాత్రం గుర్తుచేస్తాం. ఇపుడాయన ప్రపంచంలో అవతరించారన్నా నమ్మరు. ఈకలియుగాంతలో అవతరించి మనలోని వికర్మలను విదగ్ధంచేస్తూ దేవాత్మలుగా తయారు చేస్తున్నారు. ఇది ఎంత ఆశ్చర్యకరమైన విషయం. భగవంతుని దృష్టిలో పడడమే మనం చేసుకున్న అరుదైన భాగ్యం. ఈ భాగ్యాన్ని చేజేతులా జారవిడువక మన జీవితాన్ని ఆనందమయంగా చేసుకుందామంటే ఇదంతా మీ భ్రమ అని ఆశ్చర్యపోతారే కాని తెలుసుకోవాలన్న ప్రయత్నం చేయరు. తెలుసుకున్నా ఆచరణలోకి తీసుకొనిరాలేరు.■

# సమయాన్ని సద్వినయోగం చేసుకోవాలి

సమయమనేచక్రంనిరంతరం తిరుగుతూనే ఉంటుంది. ఈ చక్రంతో సమస్త జడ, చైతన్యాలుబంధింపబడి సృష్టి కాల చక్రానికి అధీనమై ఉంది. 'సమయం'అనుసారంగా ప్రతి చైతన్య జడవస్తువులలో పరివర్తన కావడం నియమం. అందువలన 'పరివర్తన సృష్టి నియమం' అంటారు. ప్రతిదినం ప్రాతఃకాలం నుండి రాత్రివరకు జీవితంలో జరిగే ప్రతిక్షణం పరివర్తన జరుగు తుంది. రెండుక్షణాల మధ్య ఉన్న తేడానే సమయమని మనం మామూలుగా చెప్పవచ్చు.

సమయానికింత మహిమ ఇంతవిలువఉన్నందునసమయం యొక్క ప్రతిక్షణాన్ని సద్విని యోగం చేసుకోవడం బుద్ధి మంతుల లక్షణం. సమయమనే గడియారం టిక్ టిక్ మంటూ సమయం వెళ్ళిపోతున్నది, గడిచి పోయిన సమయం మరల తిరిగి రాదెప్పటికీ అని హెచ్చరిస్తున్నది.

ఒకసారి ఒకవ్యక్తి గాంధీజీని జీవితంలోఉన్నతంగా కావడానికి వ్యక్తికి అన్నిటికన్నా మొదట ఏంకావాలి? విద్య, శక్తి లేక ధనమా? అని అడిగాడు. అపుడు గాంధీజీ నా అభిప్రాయంలో ఇవి జీవితంలోఉన్నతంగా అయ్యేం దుకు తప్పక సహాయం చేస్తాయి. మనం సమయం యొక్క విలువ మహాత్వం అర్థం చేసుకోవాలి. దాని ననుసరించి మన జీవితాన్ని తయారు చేసుకోవాలి. లేనిచో జీవించడం దుర్భరమవుతుంది. జీవితం ఒక జటిలమైన సమస్య అనిపిస్తుంది అని అన్నారు.

నిజానికి పురుషోత్తమ సంగమ యుగం విలువ గొప్పతనం కల్ప మంతటిలో అన్నింటికన్నా ఎక్కువ. ప్రతియుగానికి దేనివిశేషత దానికిఉంటుంది. కాని సంగమ యుగంవిలువ గొప్పతనంతో ఏ యుగంకూడా సమానం కాలేదు. ఈ విషయం గ్రహించడం అవసరం. దానిననుసరించే మనం మన జీవితాన్ని తయారు చేసుకోగలుగుతాము.

సమయాన్ననుసరించి పని చేయడంసఫలతకు ఆధారం. ఓటమికి కారణం దురదృష్టం కాదు సమయం యొక్క విలువను గుర్తించకపోవడమే. ఎక్కువగా మనిషి ఏదైనా మంచి సమయంవస్తే పని చేద్దామని ఆలోచిస్తాడు ముహూర్తం వెదికే ఉచ్చులో చిక్కుకుని చాలామంది మనుషులు జీవితంలోని అనేక అమూల్య క్షణాలను పోగొట్టు కుంటారు. మంచి సమయాన్ని

**శివరాత్రి**

**ఓంనమఃశివాయ ఓంనమఃశివాయ**
**పరమశివుని స్మరిస్తూ ఓం అంటే ఆత్మను నేను**
**శివా నీకిదే నా నమస్కారం అంటున్నారు భక్తులు**
**అజ్ఞానమనే కలియుగరాత్రిలో అవతరించెను శివుడు**
**కామ క్రోధ విషయవాంచలనే దొంగలు చొరబడకుండా**
**చేయాలి జాగరన జ్ఞానం అనే నేత్రంతో**
**పరమాత్మ సన్నిధిలో స్మరించుటయే ఉపవాసం**
**క్షణక్షణం పరంజ్యోతిబిందువు శివబాబాస్మృతిలో**
**ఆత్మప్రక్షాళన చేయడమే అభిషేకం**
**శివబాబా అవతరించిన శుభదినం అదే శివజయంతి**
**శివజయంతియే శివరాత్రి మహాశివరాత్రి**
**ఆత్మలందరూ సాలిగ్రామాలుకాగా**
**నిరాకార పరంజ్యోతియే శివలింగం**
**త్రిమూర్తులకు ప్రతీకగా మూడురేఖలు శివలింగంపై**
**ఓంనమఃశివాయ! హరహరమహాదేవ!**



**- బి.కె. భాగ్యలక్ష్మి, పరకాల, వరంగల్.**

తమ పరిశీలనా శక్తితోగమనించి ముందుకు వెళ్ళాలి.

సోమరితనానికి వశమైన వ్యక్తి సమయాన్నినష్టపరచుకుంటాడు 'సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అనే మహామంత్రాన్ని అర్థంచేసుకొని ప్రతిఅడుగు వేయాలి. కొందరుప్రతిపని ఆలస్యంగా చేస్తారు ఎవరైనా హెచ్చరించబోయినా వినరు. బహుశ మహాపురుషులందరూ సమయపాలన చేసేవారుగా ఉంటారు.

సమయం మన అదృష్టాన్ని కూడా మార్చేలాచేస్తుంది. అదృష్టం అడ్డుకున్నచో సమయం యొక్క సరైన విలువ తెలుస్తుంది. సమ యాన్ని సద్వినియోగం చేసు కోవడం అన్ని దుఃఖాలు బాధలకు ఉత్తమమైనఔషధం.

భోలానాథుడైన శివబాబా పిల్లలైన మనను బాధలనే పొదల నుండి బయటకు తీసి సంతోషాల ఊయలలో ఊగించడానికి 'సమయాన్ని గుర్తించు, స్వయాన్ని పరివర్తనగావించు' అని చెబుతున్నారు.

మనం భూతకాలాన్ని ఒక క్యాన్సిల్‌చేసిన చెక్‌గా భావించాలి. భవిష్యత్తును ప్రామిసరీ నోట్‌గా భావించాలి. వర్తమానకాలాన్ని నగదుగా భావించి మనవద్ద ఉన్న సమయమనే ధనాన్ని సరియైన విధానంలో ఉపయోగించాలి. ప్రియమైన శివబాబా యొక్క ఈ మహావాక్యాలు ఎల్లప్పుడు గర్తుంచుకోవాలి. సమయాన్ని పొదుపు చేసేవారే తీవ్రపురుషార్థులు విజయం పొందేవారని బాబా చెప్పారు.

సమయానికి, ప్రాప్తికి లోతైన సంబంధం ఉంది. నిర్ణయించిన సమయంలో సక్రమంగా పని జరిగినచో ఆ పని విజయవంత మవుతుంది. అంటే ఆ పనికి సరైన ఫలితంలభిస్తుందని అర్థం. సరైన ఫలితం లభించడమే సమయం యొక్కసిద్ధి అని శివబాబా తన మహావాక్యాలలో తెలిపారు.■

## మూలం

ఆ శివుడే ఈ సృష్టి యంతటికి మూలం
ఈ సత్యాన్ని నీవు తెలుసుకొనుటలోనే ఉంది ధర్మం
ధనమే అన్నింటికి మూలం
అది జ్ఞానధనం అని తెలుసుకొనుటయే మానవధర్మం
మనమే కష్టసుఖాలకు మూలం
దైవాన్ని నిందించుటయే గందరగోళం
సమయమే నీ సమాధానాలన్నింటికి మూలం
సమయం విలువ తెలుసుకొనుటలోనే ఉంది మర్మం
మాటేరా మంచిచెడులకు మూలం
మాటవిలువ తెలుసుకొని ప్రవర్తించుటయే నీ ధర్మం
అహమే నీలోని అష్టకష్టాలకు మూలం
అహం వీడి ఆత్మాభిమానిగా జీవించుటలోనే ఉంది మర్మం
సూర్య ప్రకాశమే ఈ ప్రపంచానికంతటికి మూలం
అది జ్ఞానసూర్యుని ప్రకాశం అని గ్రహించుటలోనే ఉంది సత్యం
వినయమే నీలోని విజయాలన్నింటికి మూలం
కనుక విసుగు చెందక ఇమిడి ఉండుటయే నీ ధర్మం



**- బి.కె. శ్రీను, రావికమతం, విశాఖ.**



**త్రిమూర్తి శివభగవానువాచ :**
బాబాకు పిల్లలంటే ఎంతోప్రేమ, అందుకే రోజు ప్రేమకు ప్రతిఫలాన్నివ్వాలని నాలుగుపేజీల పెద్ద లేఖను వ్రాస్తారు, ప్రియస్మృతలనిస్తూ, తోడునీడయై సదా వెంటవుంటారు. ఈ ప్రేమలో మీ బలహీనతలన్నీ అంకితం చేసి సమాన స్థితిలో వుండండి.

# సర్వోన్నత చికిత్స

శారీరికమైన అనారోగ్యం కన్నా కూడా మానసిక అనారోగ్యం ఎన్నోరెట్లు ఎక్కువ హానికరమైనది. ఒకమానసిక అనారోగ్యం అనేకశారీరిక రోగాలకు మూలమవుతుంది. శరీరం అనారోగ్యంగా ఉన్నప్పటికీ ఒకవేళ మనసు ఆరోగ్యంగా ఉన్నచో జీవితంలో కష్టమనిపించదు. కాని మనసు జబ్బుబడితే శారీరిక ఆరోగ్యం,ధనసంపదలు, సౌకర్యాలు అన్నీ ఉన్నా జీవితం నిష్ఫలమనిపిస్తుంది.

మానసిక అశాంతికి మూల కారణాలు పంచవికారాలు. ఏ మందైనా కేవలం మెదడును శాంతపరచగలదు కాని అశాంతి కలుగజేసేది మనసు. కామ, క్రోధ, లోభ, మోహ, అహంకారాలనే చెడుభావన వలన మనసు అశాంతి పాలవుతుంది. ఏమందు కూడా ఈ సంస్కారాలను తొలగించలేదు. డాక్టరు కూడా రోగికి కౌన్సిలింగ్ చేసినపుడు మానసిక భావనలలో కొద్దిపాటి పరివర్తన చేయగలడు కాని చెడుసంస్కారాలను పూర్తిగా మార్చలేడు. ఎందుకంటే ప్రతి మానవుడు స్వయంగా సంస్కారాలతో బంధింపబడి ఉన్నాడు. పరమపిత శివపరమాత్మయే సంస్కారాల బంధననుండి మనిషిని విముక్తి చేయగలరు.

మానసిక రోగాలకు చికిత్స రెండు రకాలుగా ఉంటుంది. 1.కౌన్సిలింగ్ ద్వారా రోగిని భ్రమ నుండి వేరుచేసి వాస్తవానికి తీసుకొని రావడం. 2.మందులతో రోగాన్ని నయంచేసి గాయాన్ని మాన్పడం. భగవంతుడు కూడా ఈ రెండు విధానాల ద్వారానే నయం చేస్తాడు అవి 'కౌన్సిలింగ్' అనగా ఈశ్వరీయ జ్ఞానం, 'ఔషధం'అంటేసహజరాజయోగం. కేవలం జ్ఞానం ద్వారా పరమాత్మ మనిషిని దేవపదవిని పొందేలా మానసిక వికారాలనుండి విముక్తులుగా చేస్తారు.

మధురమైన పిల్లలూ ! మీరు ఈ నశ్వరశరీరంకాదు, అవినాశి జ్యోతిబిందుఆత్మలు. రథికులు, శరీరం మీకు రథం. ఏ ఋషులు, మునులు, ఏ సాధుసన్యాసులు, ఏ శాస్త్రజ్ఞులు, ఏ వేదాంతులు కూడా నేను ఆత్మను మరి ఇది నా శరీరం ఆత్మ, శరీరం రెండూ వేరు వేరని నేటివరకూ ఎవరూ చెప్పలేదు బాబాఅంటారు.

నేను ఆత్మనని గ్రహించినంతనే జిజ్ఞాసులు కఠినాతి కఠినమైన సంకెళ్ళనుండి విముక్తి పొంది నేను శరీరంకాదనే అనుభవం పొందుతారు. మనిషి శరీరమనే తప్పుభావనలో వేల దుఃఖాలకు వశమైనారు. కాని ఇపుడు జ్ఞానం ద్వారా సత్యమైన అవినాశి జ్యోతి బిందుఆత్మను, జ్ఞానం, గుణాలు, శక్తుల స్వరూపాన్ని అని అర్థమైంది.

శివపరమాత్మతన పరిచయాన్నిస్తూ నేను మీ ఆత్మలందరికీ పరమపితను, నేను జ్ఞానసాగరుడను,గుణాలన్నిటిలో సింధువును, సర్వశక్తివంతుడను. జ్ఞానం, గుణాలు, శక్తుల వారసత్వాన్ని పిల్లలైన మీకు ఇచ్చి మానవుల నుండి సత్యయుగీ దేవతలుగా తయారు చేసేందుకు వచ్చానని అంటారు. ఇవి కేవలం మాహావాఖ్యాలే కాక వేల ఏనుగుల బలాన్ని నింపే శక్తివంతమైన ఆహారంవంటిది. జీవించాలనే ఆశను కోల్పోయిన వారు డిప్రెషన్‌కు గురవుతారు.

కాని శివపరమాత్మ నా తండ్రి ఆయన నాకోసమే ఈ భూమిపై అవతరించారు, నన్నీ దారుణస్థితి నుండిశ్రేష్ఠమైనదేవతగా తయారు చేసేబాధ్యత తీసుకున్నారన్న పరమ సత్యాన్ని తెలుసుకున్నపుడు బలహీనవ్యక్తి కూడా స్వయాన్ని శక్తివంతునిగా అనుభవం చేసుకోవడం ప్రారంభిస్తాడు.

భగవంతుడునాకు తోడు వున్నాడన్నఆనందం నేను దేవతను కాబోతున్నానన్న ఉత్సాహం వ్యక్తిని అన్నివిధాలుగా మానసిక వ్యాధుల నుండి విముక్తి చేస్తుంది. ఆత్మలైన మనమంతా పరమధామనివా

సులం పరస్పరం సోదరులం. సృష్టినాటకంలో పాత్రపోషించేం దుకు పరమధామం నుండి ఇచ టకు వచ్చాము. ఇచట ప్రతి ఒక్క రికి తమతమ పాత్రలభించింది. ఒకరి పాత్ర మరొకరితో కలవదు. ఈ మహావాక్యం మనను నీది నాది అనేసంకెళ్లనుండి, మానసిక రోగాలకు మూలమైన వేళ్లనుండి స్వతంత్రులుగా చేస్తుంది.

తండ్రియైన పరమాత్మ సృష్టి నియమాన్ని అర్థం చేయిస్తారు. మనిషి సుఖ దుఃఖాలకు మూలం కర్మలే. దైవీ గుణాలపై ఆధారపడిన కర్మలుమంచికర్మలు, పంచ వికారాలపై ఆధారపడిన కర్మలు పాపకర్మలుఅనబడతాయి. ప్రతి మానవాత్మ వర్తమాన స్థితిగతులు అతని భూతకాలంలోని కర్మలపై ఆధారపడిఉంటాయి.మంచికర్మల ఫలితం సుఖంశాంతి సంపత్తి. పాపకర్మల ఫలితం దుఃఖం, అశాంతి.

నాకే ఎందుకిలా జరిగింది? ఎదుటివారు నాతోనే ఎందుకు ఇలాచెడుగా వ్యవహరిస్తున్నారు? నేనెందుకిలా అనుభవించవలసి వస్తుంది.? ఈ మూడు ప్రశ్నలు నేటివరకూ పరిష్కరించబడక డిప్రెషన్‌లోకి వెళ్లేందుకు కారణ మయ్యాయి. వాటిని పరమాత్మ కర్మలరహస్యం అర్థం చేయించి పరిష్కరించారు. దీనివలన నేను దుఃఖంలో ఉన్నాను ఫలానా వారి వలన బాధపడుతున్నానని కాదు, నా సుఖ దుఃఖాలకు కారణం నేనే,

### సుస్వాగతం

స్వాగతం సుస్వాగతం ఓశక్తి స్వరూప ముక్తి ప్రదాత
మా శివబాబా నీకు స్వాగతం సుస్వాగతం
ఈ సంగమయుముకే స్వాగతం సుస్వాగతం
అలౌకికమైన మీ పిల్లలమంత
అలౌకికమైన ఏకాగ్రతతో పిలుస్తున్నాము
ఓపరమపిత పరమాత్మా నీకు స్వాగతం
ఈ మాయా ప్రపంచం నుండి మమ్మల్ని
విముక్తులను చేసి ముక్తిధామమునకు
మీ వెంటతీసుకు వెళ్ళే దయామూర్తికి స్వాగతం సుస్వాగతం
మా జన్మను పావనంగా చేసే
పతితపావనా పరమోన్నతండ్రీనీకు స్వాగతం



- బి.కె.మీరాబాయి, మోండామార్కెట్, సికింద్రాబాద్.

మిగిలిన అందరూ నిర్దోషులు అనే వివేకం అంకురించింది. మరల ఉల్లాస ఉత్సాహాలు ఏర్పడి ప్రేమ, దయఉత్పన్నమై జీవించేం దుకొక కొత్త మార్గం లభించింది అని పరమాత్మ తండ్రి అంటున్నారు.

ఈ విధి కల్యాణ కరమైనది ఇందులోని ప్రతిక్షణం, దృశ్యం సృష్టి కర్తయైన తండ్రికి ప్రీతికరమైనదే. జరిగింది మంచికే జరిగింది. జరుగుతున్నది కూడా మంచిదే మరి జరగబోయేది ఇంకా మంచిది అనే ఈ మాటతో పాటు తండ్రిపరమాత్మ కౌన్సిలింగ్‌కు పూర్తి చేస్తారు.

చికిత్సకు రెండవపద్ధతి మందు 'ఈశ్వరీయజ్ఞానం'. దీనివలన సత్యం అసత్యం స్పష్టమైనందున దుఃఖం అశాంతిల భ్రమనుండి బయటకు వచ్చాం కాని లోలోపల పాతుకుపోయిన జన్మ జన్మాంత రాల పాపకర్మల సంస్కారాలు మనసు బుద్ధిని తిరిగి పాపకర్మల కోసంచెడుగా ప్రేరేపిస్తాయి. వీటిని ఎల్లప్పటికీ నష్టపరచి దైవీశక్తులు దైవీగుణాలు ఆత్మలో నింపుకు నేందుకుమందు సహజరాజ యోగం.

ఒకవస్తువును శుచిగా లేక కొత్తదిగా చేసేందుకు విధి విధా నాలను ఉపయోగించవలసి వస్తుంది. అలానే మానవాత్మను నూతనంగాచేసేవిధి సహజరాజ యోగం. ఈ విధిలో మనసు, బుద్ధిని పరమాత్మతో జోడింప వలసివస్తుంది. ఆయన సర్వగుణా లతో సాగరుడు సర్వశక్తివంతుడు.

మనం మనసు బుద్ధిని శివ పరమాత్మ తండ్రికి అర్పించాలంటే స్థిరమైన మనసుతో ఆయనను గుర్తుచేస్తాము అపుడు పాపకర్మల ఫలితం ఆత్మలో అసుర సంస్కార రూపంలో నిండి అన్ని మానసిక రోగాలకు కారణమైన దానిని శివ బాబా తన శక్తిని ఉపయోగించి భస్మంచేయడం వలన ఆత్మ పవిత్రమవుతుంది.■



# సహాయోగశక్తి

● బి.కె. క్రిష్ట, మోండామార్కెట్, సికింద్రాబాద్.

యోగం సహయోగం ఈ రెండింటికి దగ్గర సంబంధంవుంది. యోగంఅంటే బుద్ధి యొక్కసంబంధం భగవంతునితో జోడించడం. దీనివలన మనకు సహయోగశక్తి లభిస్తుంది. సహయోగంచేసే భావన మనలో కలగడానికిపునాది రాజయోగం.

మనంచేసే చిన్న సహాయం వలన ఈ ప్రపంచం ఏమీ మారిపోదు,కాని సహాయంపొందిన వారి ప్రపంచం కచ్చితంగా మారుతుంది. వారి హృదయంలో కూడా ఇతరులకు సహాయంచేసే ప్రేరణ కలుగుతుంది.

లోకంలో అన్నింటికంటే తేలికైన పని సలహాలివ్వడం, ఒక్కటి అడిగితే వెయ్యిచెబుతారు.అన్నింటికంటే కష్టమైనది సహాయం చెయ్యడం. వెయ్యిమందిని అడిగితే ఒక్కరు చేస్తారు. సహాయం చేయడానికి ఉండవలసింది ధనంకాదు, మంచి మనసు.

లాభం ఆశించిచేస్తే వ్యాపారమంటారు, పుణ్యం ఆశించిచేస్తే దానం అంటారు, కాని ఏమీ ఆశించకుండాచేసేదాన్ని సహాయంఅంటారు.

సహాయోగశక్తికి నిదర్శనమే భాగవతంలో శ్రీకృష్ణుడు చిటికెనవ్రేలితో గోవర్ధనపర్వతాన్ని ఎత్తడం చూపిస్తారు.

సహాయమనేదిచిన్నదేకావచ్చు కాని వృద్ధులను, పిల్లలను రోడ్డు దాటించడం, మంచి సలహాలు ఇవ్వడం,ఆధ్యాత్మికజ్ఞానం వినిపించడం ఇలా సహాయమనేది ఒక్కోసారి జీవితాలనే మార్చేస్తుంది. ఎవరికైనా మనం సహాయం చేస్తే వారుకూడా ఇతరులకు సహాయంచేస్తారు వారిలో కూడా పరివర్తన వస్తుంది.

ఇతరులకు చెప్పడమే కాదు స్వయం సామాజిక నియమాలను పాటించడం కూడా ఒక సహాయమే అవుతుంది, రోడ్డుపై వెళ్ళేటప్పుడు ట్రాఫిక్‌నియమాలు పాటించడం, కుటుంబంలో పెద్దవారిని గౌరవిస్తూ కుటుంబ నియమాలను పాటించడం కూడా సహాయమే అవుతుంది. ఎందుకంటే మన నడవడికను గమనించి నేర్చుకునేవారు కూడా వుంటారు. అటువంటప్పుడు అలా నీతినియమాలలో నడవడం కూడా సహాయమే అవుతుంది.

ఆకు ఈరోజు రాలిపోవచ్చు కానిఒకప్పుడుఅది నీకు నీడనిచ్చిన సంగతి మరువకు, గతంలో నీకు సహాయపడినవారు ఇప్పుడు నీకు సహాయపడేస్థితిలో లేకపోయినా వారిని మరవకూడదు.

ఇలా సహాయంచేసేగుణం కొందరిలోస్వతహగానేవుంటుంది, ఇతరులనుచూసి నేర్చుకోవడంతో కూడావస్తుంది. రాజయోగ సాధనతోమనలోఒకశక్తిరూపంలా తయారవుతుంది. అపుడు సహాయంకోసం ఎదురుచూడకుండా సహాయంచేసే స్థాయికి తీసుకెళ్తుంది ఈ రాజయోగం.

అందుకే భగవంతుని మహావాక్యం ఏంటంటే ఒక్క అడుగు మీరు ముందుకువేస్తే వెయ్యి అడుగుల సహాయం చేస్తానంటాడు.

ప్రార్థించేపెదవులకన్నా సహాయం చేసేచేతులుమిన్న అన్నారు మహానుభావులు.

ఇలా రాజయోగసాధనతో జీవితంలోసహయోగశక్తిని నింపుకొని భగవంతుడు వినిపించే జ్ఞానాన్ని స్వయం ధారణచేసి ఇతరులను కూడా విశ్వపరిర్తనలో భాగస్వాములనుచేద్దాము.■

### జోక్ కార్నర్

**'అప్పు' కామెంట్‌ప్లీజ్!**

తీసుకున్నప్పుడు గోరంతగాను, ఇచ్చేటప్పుడు కొండంతగా అనిపించేది.

★ 17వ పేజి తరువాయి....

**మనసా సేవ**

అందరూపరమాత్మ సంతానం, అందరికీ మేలు జరగాలి అనే భావన పవిత్రమైనది.

మనసాసేవ ద్వారా శక్తినిచ్చే విధానంలో మొదటిరకం సేవ ఎలాంటిదో మనం ముందు తెలుసుకున్నాము. రెండవరకం సేవాభావన, దృష్టితో కూడ చాలా లోతుగా ఉంటుంది. ఇది కూడా సూక్ష్మసేవకు సంబంధిం చినది. వ్యక్తి దేనిని ఏ కోణంలో చూస్తాడో ఆ విషయమే అతని భావనలో ఇమిడిపోతుంది.చూసేదృష్టికోణం శుభప్రదంగా వుంటే మనభావన చక్కగా తయారవుతుంది.

ప్రతివ్యక్తి నుండి తరంగాలు వెలువడతాయని సైన్స్ ఇపుడు అర్థంచేసుకుంది. ఒకొక్కరి నుండి చెడు ఒకొక్కరినుండి మంచి తరంగాలు వెలువడుతుంటాయి. కాని ఆ తరంగాలనుండి ఒక ఓరా తయారై దాని నలువైపులా ఒక ప్రభామండలం తయారవుతుంది. ఇది ఎంతగా వెలువడితే అంతగా అది వాతావరణాన్ని తయారు చేస్తుంది. అపుడు వాతావరణం అంతాదానిననుసరించిమారుతూ వుంటుంది.

ఉదా: మనం ఎవరి ఇంటికైనా వెళ్ళినపుడు అచట ఆపరివారంలో ప్రతిదినం గొడవలు జరుగుతుంటే అచటికి వెళ్ళిన తర్వాత ఎపుడు మనం కూర్చున్నా మనసులో ఎప్పుడెప్పుడు బయటకి వెళ్ళి పోదామా అనిపిస్తుంటుంది. ఆ వాతావరణం నుండి మనం మధువన వాతావరణంలోకి వస్తే ఇంకా రెండురోజులు ఉందామని పిస్తుంటుంది. ఈ వాతావరణం మనను ఆకర్షిస్తుంది. ఇందులో ఒకవిధమైన ఆకర్షణాశక్తి ఉంది ఎందుకంటే చాలా కాలం నుండి బాబా అచట ఉన్నారు, దాదీలు కూడా ఉండుట వలన ఇచట శుభ భావనలతరంగశక్తి తయారై వాతావరణంలో వ్యాపించి ఉంది ఇంత ఉన్నతమైనశక్తి వలన సంతోషంలభించి మనం శక్తిని నింపుకుంటున్నట్లనిపిస్తుంది.

మన తరంగాలు స్వచ్ఛమైన వైతే మీరులైట్‌హౌస్, మైట్‌హౌస్‌గా అవుతారనిబాబాఅంటారు. అందు వలన పిల్లలైన మనల్ని బాబా అంటుంటారు పిల్లలూ!'ఎల్లప్పుడూ ఒక శుభదృష్టితో కూడిన దృష్టి కోణం మీలోఉంటే మీ ఆంతరిక భావనలు స్వచ్ఛమవుతాయి'అని చెప్పారు. మురళీ ద్వారా కూడా బాబా వేర్వేరుదృశ్యాలగురించి చెబుతుంటారు.ఒకొక్కసారి సత్య యుగవిషయాలు, ఇంకొకసారి పరంధామంగురించినవిషయాలు చెప్పి ఆ దృశ్యాలను అనుభవం చేయిస్తారు.మురళిద్వారాఅనుభవం చేయించిన దృశ్యాలను మనం ఆంతరిక నేత్రంతోచూస్తే మన భావనలు కూడా అలానే తయార వుతాయి.

బాబా రోజూమనకు మురళిలో పిల్లలూ! ఆత్మాభిమానులవ్వండని

## చిత్రం – విచిత్రం

చిత్రం భళారే విచిత్రం
ఆత్మ విచిత్రం పరమాత్మ విచిత్రం
సంగమయుగం విచిత్రం
బాబా జ్ఞానం విచిత్రం
మానవుని మాధవునిగా చేయుట విచిత్రం
సామాన్యులను మాన్యులుగా చేయడం విచిత్రం
సత్యయుగం రారాజుగా చేయుట విచిత్రం
జన్మజన్మల పాపాలు యోగంతో భస్మం కావడం విచిత్రం
కాలచక్రం విచిత్రం సృష్టిచక్రం విచిత్రం
బాబా విచిత్రం బాబామురళి విచిత్రం
కలియుగే ప్రథమపాదే అనడం విచిత్రం
కలియుగే అంతిమపాదే అంతిమశ్వాసే విచిత్రం



– బి.కె. ప్రసాదరాజు, భద్రాచలం.

ఎందుకుచెబుతారు? ఆత్మాభిమానులైతే మీరు మీ భావనలను పూర్తిగా స్వచ్ఛమయ్యేలా చేసుకుంటారు. కర్మలనుండి విముక్తులై ఆత్మాభిమానిస్థితిలో వుంటే ఆత్మ యొక్క ఏడుగుణాలను అనుభవం చేసుకోగలం. దీనివలన అవిమన భావనలోపల వెలువడి మనకాంతి మండలం తయారవుతుంది.ఆ ఏడు గుణాలలోనే ఆయస్కాంతశక్తిఉంది. ఈశక్తి తయారయేందుకు నేను మాటి మాటికి ఆత్మాభిమాని స్థితికి వెళ్ళేసాధన చేయాలి. మన సాధన ఎక్కువగా ఉంటే పూర్తివ్యక్తిత్వం మారుతుంది. భావనతోవాతావరణం తయారవుతుంది.

ప్రకాశమణి దాదీ గురించి ఎల్లప్పడూ ఆమె ఎచటికి వెళ్ళినా అచటివాతావరణంపూర్తిగా చార్జ్ చేసేవారు. కావున ఇదేవిధంగా అయస్కాంత వ్యక్తిత్వాన్ని మనం కూడా తయారుచేసుకోవాలి.

మూడవది స్థితిద్వారా సేవ. స్థితి ఎలా తయారవుతుంది దాని సంబంధం ఎవరితో ఉంది? సంకల్పాలు మరి దృష్టియొక్క సంబంధం భావనతో ఉన్నట్లే స్థితియొక్క సంబంధం స్మృతితో ఉంది. ఎలాంటి స్మృతివుంటే అలాంటిస్థితి. అందువలన బాబా ఎల్లప్పడూ స్మృతిస్వరూపులుగా కావాలని అంటారు. మనం స్మృతి స్వరూపులైతేనే సమర్థస్వరూపులం అవుతాము.

**కొంచెం ఆలోచించు....**

**నీవు నీ అమూల్య జీవితమును ఎందుకు సమర్పించావు..... సమర్పితమై నీ లక్ష్యమును పొందుటకు నీవు ఏం చేస్తున్నావు....**

స్వరూపం,స్థితిఎంతఉన్నతంగా ఉంటే అంతఎక్కువదూరంవరకూ శక్తినిస్తుంది. స్వరూపం, స్థితి ఇవి అంతిమసమయంలోసాక్షాత్కారాలు చేయిస్తాయి. మనస్థితివలన స్వరూపంకూడా సాక్షాత్కారం అవుతుంది. అందుకే వేలమైళ్ళ దూరంలో కూర్చున్నప్పటికీ మీ సాక్షాత్కారమవుతుందని బాబా అంటారు.

భావనద్వారా వచ్చేతరంగాలు వాతావరణాన్ని తయారుచేస్తాయి. శుద్ధసంకల్పాలు, శుద్ధభావనలు ఎంతో సేవచేస్తాయి. కాని స్థితి స్వరూపాలద్వారా జరిగే సాక్షాత్కారాలు సప్తసముద్రాలుదాటి కూడా అనుభవమవుతుంది.చాలామంది విదేశీ సోదరీ సోదరులు వస్తారు కదా వారికి జానకీదాదీ సాక్షాత్కారాలు జరిగేవి. ఈ వృద్ధమహిళ మాకు కనిపించారని, కలలో వచ్చేవారని చెప్పేవారు.

అందువలన వ్యక్తి స్మృతిఎలా ఉంటుందో దానిని అనుసరించే మనస్వరూపం అంతగా సమర్థ స్వరూపంగా తయారవుతుంది. ఆ సమర్థస్వరూపమే అనేకమందికి అనుభవం చేయిస్తుంది. దూర దూరాలలో వున్నవారికికూడా అనుభవం కలుగుతుంది. అయితే మీస్థితిననుసరించేజరుగుతుంది. మనస్థితిద్వారా సూక్ష్మమైన తరంగాలు దూరతీరాలవరకు చేరుకుంటాయి.మరిస్థితి ఎంతశక్తివంతంగాఉండాలి? సంకల్పాలు, భావనలు, దృష్టి, భావం ఎంత స్వచ్ఛంగా ఉంటే అంతగా మనస్థితి ఉన్నతంగా అవుతుంది. స్థితి ఉన్నతముగాఉంటే స్వరూపం ఎంతో దూరంవరకూసాక్షాత్కారాలుచేయిస్తుంది. ఎలాగంటేఎవరో శ్వేతవస్త్రధారివచ్చి ఫలానాచోటుకు వెళ్ళమని చెప్పారు నేను బాబాఇంటి వరకూ చేరుకున్నానంటారు. చివరిలో మీ ఎదుటికివచ్చి మీరే వచ్చారంటారు.

అందువలన నేనుచెప్పే భావార్థమేమనగా సూక్ష్మమైనశక్తినిచ్చే విధానమే మనసా సేవ.■



**త్రిమూర్తి శివభగవానువాచ :**

ఇష్టమైనవారు గుర్తుచేయకున్నా స్వతహాగుర్తువస్తారు. నా బాబా, నా ప్రియమైనబాబా అంటారుగదా! మరి ప్రియమైనవారినెలా మరిచిపోతారు? అందుకే నిస్వార్థప్రేమనిచ్చే ఆ తండ్రియొక్క సిస్వార్థప్రేమలో లీనంకండి.

జ్ఞానామృతం పుస్తకాలు ఎన్నికావాలో తెలుపగలరు

చందాదారులుగా చేరదలచుకున్నవారు తమ చందాలను
**30 ఏప్రిల్ 2022** లోపల మనియార్డరు / డిమాండ్ డ్రాఫ్ట్
ద్వారా **GYANAMRUTHAM** పేరిట మాత్రమే పంపగలరని మనవి.
సంవత్సర చందా : రూ.**100**/-


మా చిరునామా:
ప్రజాపిత బ్రహ్మాకుమారీస్
ఈశ్వరీయ విశ్వ విద్యాలయం
7-1-406, మోండా మార్కెట్ ఎదురుగా,
సికింద్రాబాద్ 500003.
ఫోన్: 9676801010


## కొత్తకాంతులకు ఆహ్వానరాత్రి

ఈ శివరాత్రి ఓ శుభరాత్రి
పరమాత్ముడే స్వయంభువై మహి వెలసినరాత్రి
కలి పాపాలకు అంతిమరాత్రి ప్రకాశానికి ఆరంభరాత్రి
పాతలెక్కలకు వీడ్కోలురాత్రి
కొత్తకాంతులకు ఆహ్వానరాత్రి
శివుడే యోగీశ్వరుడై నిలిచినరాత్రి
నరుడే యోగశక్తితో నారాయణుడైనరాత్రి
విస్తారమే సారంలో కూరినరాత్రి
బిందువే బిందువులో ఒదిగినరాత్రి
దివ్యగుణాలు వికసించినరాత్రి
ఇది యోగశక్తుల ప్రయోగరాత్రి
జ్ఞాన శంఖం పూరించినరాత్రి అష్టశక్తుల స్వీకృతిరాత్రి
దివితారలే అచ్చెరువొందినరాత్రి
విశ్వశాంతికి ఊపిరినిచ్చినరాత్రి
పరబ్రహ్మ జ్ఞానయజ్ఞం చేసినరాత్రి
బ్రహ్మ సంతతిని సృజించినరాత్రి
యోగజ్వాలలు ఎగిసిపడినరాత్రి
సర్వం రుద్రయజ్ఞంలో ఆహుతైనరాత్రి
సకలవైభవం ఉద్భవించేరాత్రి
మానవాత్మల నిరీక్షణ ఫలించినరాత్రి
ఈశ్వరుడే తోడై నడిచినరాత్రి ఇదే మహాశివరాత్రి

- బి.కె. రమేశ్ , కరీంనగర్,

## వరదానం

వి ఐ పి లెందరికి పరిచయం
ఇచ్చారన్నదికాదుముఖ్యం
వికారాలు కొన్నయినా
వదిలితే ఎక్కువలాభం
ప్రదర్శనీ సేవ ఎంత చేశారన్నది
కాదు ముఖ్యం
ప్రవర్తన కొంతైనా మార్చుకుంటే
ఎక్కువ లాభం
ఆబూకు ప్రతిసంవత్సరం
వెళ్తున్నారా అన్నదికాదుముఖ్యం
అమృతవేళ క్రమం తప్పకుండా లేస్తే
ఎక్కువలాభం
అలాగే జ్ఞానమార్గంలో చూడండి
పొందాలని అధికలాభం
చేయండి దానికై మీవంతు ప్రయత్నం
తప్పక ఉంటుంది నా ఆశీర్వాదం
మీకు సదాకాలం
ఇది నా వరదానం అని అంటున్నాడు శివబాబా

- బి.కె. అనితాసాగర్,చిక్కడపల్లి, హైదరాబాద్.

## అంతరంగం శీర్షిక

పాఠక మహాశయులకు విజ్ఞప్తి!
ఈ ప్రక్కన ఇవ్వబడిన రెండు విషయాలలో ఏదేని ఒక విషయం గురించి మూడు (3) పేజీలు మించకుండా ఒకవైపు మాత్రమే విషయాన్ని అర్థవంతంగా గ్రహించి, జ్ఞానయుక్తము మరియు స్పష్టమైన అక్షరాలతో మనోరంజకంగా వ్రాసి 'అంతరంగం శీర్షిక' పేరుతో పంపగలరని కోరుతున్నాం. మీరు పంపిన వాటిలో ఆమోదయోగ్యమైన వ్యాసము ప్రచురింపబడుతుంది. కావున అందులో మీ పేరు, చిరునామా, సేవాకేంద్రం, పూర్తి వివరాలు, ఫోన్ నెంబర్‌తో సహా పంపగలరు. మీ వ్యాసాలు తిరిగి పంపబడవు.

వీటిపై తుది నిర్ణయం ప్రధాన సంపాదకులదేనని గమనించగలరు.

**విషయములు**

1. పునశ్చరణ
2. పులకింత

సూచన: తేదీ **01-04-2022** లోపల చేరుకొన్న వ్యాసాలు మాత్రమే స్వీకరించి, ప్రచురింపబడునని పాఠకులు గమనించగలరు.




రాజయోగి బి.కె.విజయ్‌కుమార్‌గారు


బాప్‌దాదాకు ప్రియమైన స్నేహీ, పుణ్యాత్మ, శాంతమూర్తి, నిమిత్త మాత్రంగా వినయంతో ఉండే రాజయోగి బి.కె.విజయ్‌కుమార్ గారు గత **35**సంవత్సరాల నుండి వరంగల్‌లో ఒక విశేషమైన రత్నంగా, జ్ఞానమార్గంలో నిర్విరామంగా నడుస్తూ సంగమ యుగంలో ఉన్నతమైన పాత్రను నిర్వహించి తన ఇరువురు కుమార్తెలు బి.కె.కల్పనఅక్కయ్య (నర్సంపేట సేవాకేంద్రం ఇంచార్జి) గారిని, బి.కె.లావణ్య అక్కయ్య (ఏలూరు సెంటర్ ఇంచార్జి) గారిని విశేషసేవలనిమిత్తం సమర్పితం చేసిన సోదరులు విజయ్‌కుమార్‌గారు వరంగల్‌లో డిసెంబర్ 7వ తేదీన బాబా ఒడిని చేరారు. బ్రహ్మాబాబాను పూర్తిగా ఫాలోచేస్తూ కుటుంబమంతటినీ జ్ఞానమార్గంలో నడిపించటానికి నిమిత్తం అయ్యారు. నిరంతరం ఈశ్వరీయ సేవయందు సంతోషం యొక్క నషాలోవుంటూ అంతర్ముఖీ తపస్వియై తన అంతిమయాత్రలో చెదరని చిరునవ్వుతో 'ఒక్కబాబా తప్ప ఎవరూలేరు' అనే మంత్రంతో సంతృప్తి చెందిన ఆత్మగా, మన్మనాభవ స్థితిలో అంతిమశ్వాస విడిచి బాబాఒడినిచేరారు. ఇటువంటి విశేష ఆత్మకు 'జ్ఞానామృతం' తెలుగుమాసపత్రిక పరివారం ప్రేమతో శ్రద్ధాంజలి అర్పిస్తున్నది.

**బి.కె. సరోజ బెహన్‌జీ**
ప్రధాన సంపాదకురాలు

**చాణక్య నీతి**

**లాలయేత్ పంచవర్షాణి దశవర్షాణితాడయేత్**
**ప్రాప్తే తు షోడశే వర్షే పుత్రం మిత్ర వదాచరేత్**

**పుత్రున్ని ఐదుసంవత్సరాలవరకు ప్రేమతో లాలించాలి. పది సంవత్సరాల వరకు కఠినంగా ఉండాలి. పదహారు సంవత్సరాలు వయసు వచ్చినప్పటినుండి మిత్రునివలె ఆదరించాలి. అనగా అతనికి జీవితసత్యమును బోధించి ఉత్తమపౌరుడుగా అగుటకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వవలెను.**



చెప్పకోండి చూద్దాం! సమాధానం: **ఆకు,వక్క,సున్నం.**

Owner **Sist. B.K. Saroja** on behalf of Prajapita Brahma Kumaris Ishwariya Vishwa Vidyalaya, Mount Abu, Rajasthan (India)
Printed, Published and Edited by **B.K. Saroja** published from H.No.7-1-406, Opp. Monda Market, Above Central Bank, Secunderabad - 500003. Telangana (India). Phones: 040-27712444, 9676801010, E-mail: mondabk@gmail.com and printed from Premier Press, 37, Reddy Shopping Complex, Tilak Road, Abids, Hyderabad - 500 001.

























1.ద్రాక్షారామం(కాకినాడ):కార్తీకదీపోత్సవంలో ఏర్పాటుచేసిన 108శివలింగాలు(ఇన్‌సెట్‌లో దీపప్రజ్వలనచేస్తూ బి.కె.రజనిబెహన్‌జీ, తదితరులు). 2.వివేకానందనగర్ (సికింద్రాబాద్):ఎమ్మెల్యే మాధవరపు క్రిష్ణారావుగారికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బి.కె.జ్యోతిగారు, బి.కె.పద్మగారు, బి.కె.సురభిగారు, బి.కె.సుబ్బారావుగారు, బి.కె.మధుగారు, బి.కె.ప్రకాష్‌గారు తదితరులు. 3.మహారాణిపేట(విశాఖ): పురప్రముఖులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బి.కె.శివలీలగారు. 4.నల్గొండ: ఎస్పీ.రమారాజేశ్వరిగారికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బి.కె.ధనలక్ష్మిగారు. 5.జడ్చర్ల(మహబూబ్‌నగర్): నూతనసంవత్సర సందర్భంగా సేవాకేంద్రానికి విచ్చేసిన నగరపాలికవైస్‌చైర్మన్ పి.సారికగారికి, పి.రామ్మోహన్‌గారికి శుభాకాంక్షలు తెలుపుతూ బి.కె.సుజ్ఞానిగారు, బి.కె.రాఘవయ్యగారు, వేదికపై లక్ష్మీనారాయణగారు, లోకయ్యగారు, కాకుగారు, అనసూయగారు, సుధగారు తదితరులు. 6.ఓల్డ్‌గాజువాక(విశాఖ): పురప్రముఖులకు నూతనసంవత్సర శుభా కాంక్షలు తెలుపుతూ బి.కె.సోమేశ్వరిగారు. 7.మోండామార్కెట్(సికింద్రాబాద్): సి.ఐ.శ్రీనివాస్‌గారికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బి.కె.సుజాతగారు, బి.కె.రవీందర్‌గారు, బి.కె.బ్రహ్మాచారిగారు, బి.కె.జనార్దన్‌గారు,బి.కె.బాబురావుగారు. 8.శ్రీహరిపురం(విశాఖ):మౌంట్‌ఆబూనుండి విచ్చేసినరాజయోగి చోటేలాల్‌భాయ్‌జీగారితో ఈశ్వరీయపరివారం.

1



2


3


4


5


6


7


8


1.గాజులరామారం(సికింద్రాబాద్): భూమిపూజ కార్యక్రమంలో మధువనంనుండి విచ్చేసిన రాజయోగి బి.కె.సూరజ్‌భాయ్‌జీ, రాజయోగిని బి.కె.గీతాబెహన్‌జీతోపాటు బి.కె.సరోజబెహన్‌జీ, బి.కె.శ్రీనివాస్‌గారు,(ఇన్‌సెట్‌లోబి.కె.సత్యనారాయణగారికి ఈశ్వరీయకానుకనిస్తూ రాజయోగి బి.కె.సూరజ్‌భాయ్‌జీ). 2.పార్వతీపురం(విజయనగరం): ఉపముఖ్యమంత్రి పాములపుష్పశ్రీవాణి గారికి నూతనసంవత్సర శుభాకాంక్షలుతెలుపుతూ బి.కె.జ్ఞానరత్నంగారు. 3.చీపురుపల్లి(విజయనగరం): ఆంధ్రప్రదేశ్‌పురపాలక, పట్టణాభివృద్ధిశాఖామంత్రి బొత్ససత్యనారాయణగారికి, జిల్లాపరిషత్‌చైర్మన్ మజ్జిశ్రీనివాస్‌రావుగారికి నూతనసంవత్సర శుభాకాంక్షలుతెలుపుతూ బి.కె.శాంతిగారు,బి.కె.నిర్మలగారు,బి.కె.దుర్గగారు తదితరులు. 4.అమలాపురం(తూ॥గో): ఎంపి.విశ్వస్వరూప్‌గారికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బ్రహ్మకుమారీస్. 5.బేతంచెర్ల(కర్నూలు): వైకుంఠఏకాదశి ఉత్సవాలలో జ్యోతిప్రజ్వలనచేస్తూ బి.కె.విజయగారితోపాటు హనుమాన్‌టెంపుల్ చైర్మన్ జి.జగన్‌మోహన్‌రావుగారు, మండల్ హెడ్ బుగ్గన నాగభూషణ్‌రెడ్డిగారు, వాసవికన్యకాపరమేశ్వరిటెంపుల్ సెక్రెటరి బి.సుబ్రహ్మణ్యంగారు, ఫ్యాక్టరి అసోసియేషన్ హెడ్ హుస్సేన్‌రెడ్డిగారు. 6.కాకినాడ: కార్తీకమాసం సందర్భంగా జ్యోతిప్రజ్వలనచేస్తూ నూతనంగా ఎన్నికైన నగరమేయర్ శివప్రసన్నగారు, కుడా చైర్‌పర్సన్ ఆర్.చంద్రకళాదీప్తిగారు, బి.కె.రజనిబెహన్‌జీ మరియు కార్పొరేటర్‌గారు. 7.వనపర్తి(మహబూబ్‌నగర్): మాజీమంత్రివర్యులు జూపల్లికృష్ణారావుగారికి, డిఎస్పి. కిరణ్‌కుమార్‌గారికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బి.కె.శోభగారు, బి.కె.నాగమణిగారు. 8.షాపూర్‌నగర్(సికింద్రాబాద్): ఎమ్మెల్యే కే.పి.వివేకానందగారికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బి.కె.జ్యోతిగారు, బి.కె.మంజులగారు, బి.కె.మాధవిగారు, బి.కె.నరేందర్‌గారు.